




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 24 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 64 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## మోసం కాంగ్రెస్ నైజం

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు



● 2లో

# బుద్ధుడి బోధనలే స్ఫూర్తి..

**2,500 ఏళ్ల తర్వాత కూడా ఆదర్శంగా బౌద్ధం**
**నేటి విద్వేష వాతావరణంలో ఎంతో అవసరం**
**ప్రపంచ స్థాయి కార్యక్రమం ఏర్పాటుచేయండి**
**వ్యక్తిగా, ముఖ్యమంత్రిగా సహకారం అందిస్తా**
**బుద్ధ పౌర్ణమి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి**



**మారేడుపల్లి, మే 23 (అక్షరం న్యూస్):** గౌతమ బుద్ధుడు చేసిన బోధనల్లో 'ధ్యానాన్ని ఒక పనిగా చేయడం కాదు.. ప్రతీ పనిని ధ్యానంగా చేయాలి' అనే బోధన తనకు ఎంతో ఇష్టమైనదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇది పైకి రెండు లైన్లుగా కనిపిస్తుందిగానీ, అర్థం చేసుకుంటే ప్రపంచ పరిజ్ఞానమంతా అందులో ఉందన్నారు. ఈ బోధన నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని, పని చేసేటప్పుడు పూర్తిస్థాయిలో కాకపోయినా, కొంతమేరకైనా ధ్యానంగానే పని చేస్తానని తెలిపారు. గౌతమ బుద్ధుడు బోధించిన శాంతి, సహనం, అనురాగం, ప్రేమ, ఐకమత్యం అనే భావనలను తాను పూర్తిగా విశ్వసిస్తూ జీవితంలో ఆచరిస్తున్నానని సీఎం వెల్లడించారు.

సికింద్రాబాద్‌లోని మహేంద్రహిల్స్‌లో ఉన్న మహాబోధి బుద్ధవిహార్‌లో గురువారం జరిగిన బుద్ధ పౌర్ణమి (బుద్ధుడి జన్మదిన) వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుద్ధుడి బోధనలు అమూల్యమైన సందేశాన్ని కలిగి ఉంటాయన్నారు. రాజ్యం, అధికారం, కుటుంబం.. అన్నింటినీ 29 ఏళ్ల చిన్న వయసులో సిద్ధార్థుడు తృణప్రాయంగా వదిలేసి

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ

# ఎన్‌కౌంటర్..

## ఏడుగురు మావోయిస్టులు హతం



ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్-బీజాపూర్ సరిహద్దులో జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. పలువురు గాయపడ్డారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టుల కదలికలపై విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులతో కలిసి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నారాయణపూర్ అడవుల్లో గురువారం కూంబింగ్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటివరకు ఏడుగురు మావోయిస్టులు మరణించారు. నారాయణపూర్ అడవుల్లో ఇంకా ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు సమాచారం. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# బిల్లులన్నీ పెండింగ్..

**గత ప్రభుత్వం నుంచి క్లియర్ కాని బకాయిలు**
**విద్యార్థులకు ఐదేళ్లుగా ఫీజులు, స్కాలర్‌షిప్‌లు పెండింగ్**
**రూ.6 వేల కోట్లకు చేరిన ఫీజు రీయింబర్స్‌మెంట్**
**వైద్య ఆరోగ్యశాఖ బిల్లుల బకాయి రూ.3 వేల కోట్లు**
**సర్కారు దవాఖానాల మందులకూ చెల్లింపులు శూన్యం**
**ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులకు 4 వేల కోట్లు అవసరం**
**అప్పుల అసలు, వడ్డీలు, వేతనాల భారమే ఎక్కువ**

**హైదరాబాద్, మే 23 (అక్షరం న్యూస్):** విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపలు అందడంలేదు. ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులు క్లియర్ కావడంలేదు. ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేసే కంపెనీలకు బిల్లుల చెల్లింపు జరగడంలేదు. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకూ చెల్లింపుల్లేవు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేరుకుపోయిన బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. ఖజానాలో సొమ్ములేక




# 2047 వరకు కష్టపడతా!

**దేవుడు నాకప్పటివరకు టైమిస్తాడు.. నన్ను ప్రత్యేక కార్యం మీద పంపాడు**
**వికసిత్ భారత్ కల నెరవేరుస్తా.. ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు**
**మరో 2 దశాబ్దాలు క్రియాశీల రాజకీయాల్లో.. ప్రజలకు ప్రధాని సంకేతం**

న్యూఢిల్లీ, మే 23: వికసిత్ భారత్ కల సాకారం కోసం 2047 వరకు నిరంతరం శ్రమించే బాధ్యతను దేవుడు తన మీద పెట్టాడని ప్రధాని మోదీ అన్నారు. ఇండియా టీవీ సలాం ఇండియా షోలో ఆయన మాట్లాడారు. దేవుడు తననో ప్రత్యేక కార్యం మీద పంపాడని తనకు అనిపిస్తోందన్నారు. దేవుడు తనకు దారిచూపించడమే కాకుండా శక్తినిచ్చాడని, 2047 కల్లా వికసిత్ భారత్ లక్ష్యం నెరవేర్చే వరకు దేవుడు తనను పైకి పిలవడని విశ్వాసం ఉందని చెప్పారు. ఈ భూమ్మీద ఇంకా తాను ఎక్కాల్సిన మెట్లేవీ లేవన్నారు.



## బస్సు బోల్తా.. ఇద్దరు

# చిన్నారులు మృతి

**ఒకరి పరిస్థితి విషమం, 40మందికి గాయాలు**




**హైదరాబాద్, మే 23 (అక్షరం న్యూస్):** ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయి ఓ ప్రైవేట్ బస్సు బోల్తాపడిన ఘటనలో ఇద్దరు మృతిచెందగా, 40 మందికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం%ౌ% హైదరాబాద్ నుంచి ఓ ప్రైవేట్ బస్సు 40 మందికిపైగా ప్రయాణికులతో ఆదోనికి వెళు‌్తన్నది. బస్సుడ్రైవర్ కోడుమూరు-ప్యాలకుర్తి మధ్య ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోగా, బస్సు బోల్తాపడింది. బస్సులో ఉన్న హైదరాబాద్‌కు చెందిన చిన్నారులు లక్ష్మి(13), గోవర్ధని(8) మృతిచెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. 40 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, కోడుమూరు, కర్నూలు దవాఖానల్లో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు వెల్లడించారు.

# మేడిగడ్డ పనుల పరిశీలనకు సీఎం..

**నాలుగైదు రోజుల్లో పర్యటన**
**బ్యారేజీ రక్షణకు చర్యలు తీసుకోండి**
**వానాకాలంలోపు పనులు పూర్తి చేయాలి**
**నిర్మాణ సంస్థ అధికారులకు మంత్రి ఉత్తమ్ నిర్దేశం, సమీక్ష**



## ఏపీ, తెలంగాణ భవన్‌లలో

# రాహుల్ సందడి

**పార్టీ నేతలతో భోజనం.. అభిమానులతో సెల్ఫీలు**



# బిల్లులన్నీ పెండింగ్..

ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో పెడుతోంది. దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. కాలేజీ యాజమాన్యాల నుంచి విద్యార్థులకు సమస్యలు ఎదురవుతుండగా, ఆస్పత్రుల్లో మందులు లభించక, ఆరోగ్యశ్రీ సేవలు సవ్యంగా అందక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే.. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించిన బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారిందని యాజమాన్యాలు వాపోతున్నాయి. కాలేజీలను మూసేసుకునే పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు ఔషధ కంపెనీలు తమకు బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులకు మందులు సరఫరా చేయలేమంటూ చేతులెత్తేస్తున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ బిల్లులు పది నెలలుగా క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం అంటోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడం, నెలవారీగా సమకూరుతున్న రాబడులు.. నెలవారీ వ్యయాలకే సరిపోతుండడంతో ప్రభుత్వ ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. పైగా పార్లమెంటు ఎన్నికల కోడ్ కారణంగా బిల్లుల చెల్లింపుల్లో కొంత సమస్య ఎదురైందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలోనైనా బిల్లుల బకాయిల్లో ఎంతో కొంత విడుదల చేయాలనే యోచనలో సర్కారు ఉన్నట్లు చెబుతున్నాయి. రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపల బకాయిలు ఐదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. 2019–20 సంవత్సరం నుంచి ఫీజులను ప్రభుత్వం కాలేజీ యాజమాన్యాలకు చెల్లించకపోవడంతో అవి భారీగా పేరుకుపోయాయి. వీటికి ప్రతి ఏటా కొంత కలుస్తూ ప్రస్తుతం ఈ రెండు పద్దుల కింద రూ.6 వేల కోట్ల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిలో రీయింబర్స్‌మెంట్ బకాయిలే రూ.4 వేల కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. 2019–20లో రూ.500 కోట్లు, 2020–21లో రూ.2,250 కోట్ల బకాయిలు ఉండగా.. ప్రభుత్వం రూ.1,850 కోట్లు చెల్లించింది. ఆ తర్వాత నుంచి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో ఇంజనీరింగ్ కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. ఫలితంగా ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటికెళ్లబోయే విద్యార్థుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మరోవైపు ఇంటర్, డిగ్రీ పూర్తియిన విద్యార్థులు రెండు మూడేళ్ల క్రితమే కోర్సును పూర్తి చేసినా.. ఫీజు రీయింబర్స్ కాలేదు. స్కాలర్‌షిపల సొమ్ము విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. దీంతో కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నిరాకరిస్తుండడంతో విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకంగా మారింది.

టోకెన్ల జారీతోనే సరి..!

కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులను క్లియర్ చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం టోకెన్లు జారీ చేసింది. కానీ, సొమ్ము మాత్రం కాలేజీలకు అందలేదు. ఈ బకాయిలను ప్రతి మూడు నెలలకు కొంత చొప్పున చెల్లిస్తామంటూ ప్రభుత్వం వాయిదాల పద్ధతిని తీసుకొచ్చింది. దాని ప్రకారం విద్యా ఏడాది ప్రారంభంలో 25 శాతం, మధ్యలో 50 శాతం, చివర్లో మరో 25 శాతం చెల్లిస్తామని పేర్కొన్నది. కానీ, ఈ విధానాన్నీ పాటించలేదు. పర్యవసానంగా పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోయాయి. పైగా... ఫీజు రెగ్యులేటరీ కమిటీ ప్రతి మూడేళ్లకోసారి పెంచుతున్న ఫీజుల పద్ధతి కూడా అమలు కావడం లేదు. ఇదివరకు బీటెక్, ఫార్మసీ, న్యాయ విద్య, బీఎడ్ వంటి కోర్సులకు రూ.38 వేలు ఫీజు ఉండేది. ఇది ఇప్పుడు రూ.70 వేలకు పెరిగింది. కానీ, పెరిగిన మేర ఫీజులను ప్రభుత్వం రీయింబర్స్ చేయడం లేదని కాలేజీ యాజమాన్యాలు అంటున్నాయి. స్కాలర్‌షిపలు కూడా పెరిగినా... విద్యార్థులకు అందడం లేదు.

జూన్ మొదటి వారంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్?

ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేటు ఆస్పత్రులకు బిల్లులను క్లియర్ చేయకపోవడంతో.. పేద, మధ్య తరగతి ప్రజలకు చికిత్సలు/శస్త్ర చికిత్సలు సవ్యంగా అందడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. కానీ, ఆరోగ్యశ్రీ పరి?ధిలోని నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న రూ.వెయ్యి కోట్ల బకాయిలను క్లియర్ చేయలేకపోతోంది. గత పది నెలలుగా ఈ బిల్లులు క్లియర్ కావడం లేదని నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం ఆరోపిస్తోంది. జూన్ 1న నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ సమావేశం కావాలని నిర్ణయించింది. అనంతరం జూన్ మొదటి వారం నుంచి ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపి వేయాలని యోచిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. ఇదిలా ఉండగా.. సర్కారు దవాఖానాల్లో డైట్ కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా బిల్లులు చెల్లించడంలేదు. ఈ బిల్లులు సుమారు రూ.30–35 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నట్లు కాంట్రాక్టర్లు చెబుతున్నారు. ఒక్క సిద్దిపేట మెడికల్ కాలేజీకి సంబంధించిన డైట్ బిల్లే రూ.51 లక్షల మేర పెండింగ్‌లో ఉంది. హైదరాబాద్‌లోని గాంధీలాంటి ఆస్పత్రుల్లో నెలకు డైట్ బిల్లే రూ.కోటి వరకు ఉంటుంది. సకాలంలో బిల్లులు రాకపోవడంతో డైట్ కాంట్రాక్టర్లు రోగులకు నాసిరకపు భోజనం పెడుతున్నారన్న ఆరోపణలున్నాయి. వీటిన్నింటికి తోడు జాతీయ వైద్య ఆరోగ్య మిషన్ పరి?ధిలో పనిచేస్తున్న సుమారు 60 వేల మందికి వేతనాలు సక్రమంగా చెల్లించడంలేదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో వారి జీతాల భారం రూ.వందల కోట్లకు చేరింది.

ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం వల్లే..

వాస్తవానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమంతా బాగా లేదు. నెలవారీగా సమకూరుతున్న రాబడులు... నెలవారీ వ్యయాలకే సరిపోతున్నాయి. ఇందులో ప్రధానంగా అప్పుల అసలు, వడ్డీలు చెల్లించాలంటేనే ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మారింది. ప్రతి నెలా అన్ని రకాల రాబడుల ద్వారా రూ.12–14 వేల కోట్ల వరకు నిధులు సమకూరుతున్నాయి. నెలకు మరో రూ.4–5 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంటోంది. ఇలా వచ్చే రూ.18–19 వేల కోట్లను ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు, సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, అప్పుల కిస్తులు, వడ్డీ చెల్లింపులకు సర్దుతోంది. పర్యవసానంగా సప్లిమెంటరీ బిల్లుల క్లియరెన్స్‌కు ఖజానాలో సొమ్ము మిగలడం లేదు. అప్పుల అసలు, వడ్డీల కింద 2023–24లో ప్రభుత్వం రూ.53,978 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. ఇందులో బడ్జెట్ రుణాల అసలు కిస్తీలు, వడ్డీలకు రూ.32,939 కోట్లను చెల్లించాల్సి రాగా... బడ్జెట్‌కు ఆవల కార్పొరేషన్ల గ్యారెంటీల పేర తీసుకున్న రుణాల అసలు, వడ్డీల కింద రూ.21,039 కోట్లను చెల్లించింది. అంటే... నెలకు సగటున రూ.5 వేల కోట్లు అసలు, వడ్డీలకే సరిపోయాయి. ఏప్రిల్‌తో ప్రారంభమైన 2024–25 ఆర్థిక సంవత్సరంలో కూడా అలాంటి పరిస్థితే నెలకొన్నది. వడ్డీల కిందే నెలకు రూ.2 వేల కోట్ల మేర చెల్లించాల్సి వస్తోంది. ఉద్యోగుల వేతనాలు, పెన్షన్ల కింద రూ.4,500 కోట్లకు పైగా చెల్లించాలి. ఈ వడ్డీలు, వేతనాలే సింహభాగం నిధులను హరిస్తున్నాయి. మధ్యలో సీజన్లవారీగా రైతుభరోసా కార్యక్రమం వచ్చిందంటే... ఖజానా వట్టిపోవాల్సిందే. ప్రస్తుతం రైతుబంధు స్కీమ్ కిందనే సొమ్మును చెల్లించాల్సి వస్తుండడంతో ప్రతి సీజన్‌కు రూ.7,600 కోట్లు అవసరమవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఎకరానికి రూ.15 వేల స్కీమ్‌ను అమలు చేస్తే ఇంకా ఎక్కువే నిధులు కావాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల కారణంగా వివిధ సేవలకు సంబంధించిన బిల్లుల బకాయిలు క్లియర్ కావడం లేదని ప్రభుత్వ వర్గాలు వివరిస్తున్నాయి. అయితే... అత్యవసర సేవలు, అధిక సంఖ్యాక ప్రజలకు సంబంధించిన విద్యా, వైద్యం, ఉద్యోగుల బకాయిలను కొంత మేరకైనా చెల్లించేలా ప్రభుత్వానికి ఒక ప్రణాళిక ఉండాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వైద్య ఆరోగ్యశాఖలో 3వేల కోట్ల పెండింగ్..

వైద్య ఆరోగ్యశాఖలోనూ బిల్లులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అత్యవసర సేవల కిందకు వచ్చే ఆరోగ్య శాఖలోని వివిద విభాగాల కింద సుమారు రూ.3 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. తెలంగాణ రాష్ట్ర వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(టీఎసఎంఎసఐడీసీ) కింద రూ.1500 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ప్రైవేటు మందుల కంపెనీల నుంచి టీఎసఎంఎసఐడీసీ ఔషధాలను కొనుగోలు చేసి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేస్తుంది. అయితే ప్రైవేటు ఫార్మా కంపెనీలకు ఆ సంస్థ పాత బకాయిలు చెల్లించకపోవడంతో.. తాము మందులను సరఫరా చేయలేమని ఆ కంపెనీలు మొండికేస్తున్నాయి. దీంతో పేద రోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు లభించని పరిస్థితి నెలకొంటోంది. ఒకవేళ లభించినా.. కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు, అంటురోగాలు, పాముకాటు, రేబిస్ సంబంధిత అత్యవసర ఔషధాలు అందుబాటులో ఉండడం లేదన్న ఆరోపణలున్నాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్ లిమిటెడ్ బాలికల కోసం శానిటరీ నాప్‌కిన్స్, వాటిని డిస్పోజ్ చేసే వెండింగ్ మిషన్లను సరఫరా చేయగా.. అందుకు సంబంధించిన బిల్లులను గత రెండేళ్లుగా చెల్లించడం లేదు. ఈ బిల్లు కేవలం రూ.2 కోట్ల లోపే ఉన్నా... చెల్లించకపోవడం గమనార్హం.

ఉద్యోగుల సప్లిమెంటరీ బిల్లులకు మోక్షమెప్పుడో?

ఉద్యోగులు, ఉపాధ్యాయుల పరిస్థితి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది అన్నట్లుగా తయారైంది. వీరికి సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాటి సప్లిమెంటరీ బిల్లులు ఇప్పటికీ క్లియర్ కావడం లేదు. గ్రాట్యుటీ, ప్రభుత్వ జీవిత బీమా, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, కమ్యూటేషన్ వంటి బిల్లులు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉంటున్నాయి. ఈ బిల్లులను తయారు చేసి, సబ్ ట్రెజరీ కార్యాలయాలకు పంపడం, అక్కడి నుంచి టోకెన్లు జనరేట్ కావడం షరా మామూలుగా మారింది. కానీ, బిల్లుల తాలూకు సొమ్ము మాత్రం ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో పడడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 వేలకు పైగా సప్లిమెంటరీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటినీ క్లియర్ చేయాలంటే రూ.3 వేల కోట్ల నుంచి రూ.4 వేల కోట్లు అవసరమవుతాయని అంచనా. ఇంక్రిమెంట్ ఏరియర్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీమ్, పీఆర్సీ ఏరియర్స్, మెడికల్ రీ–యింబర్స్‌మెంట్ సంబంధిత రూ.25 వేలు, రూ.30 వేల విలువైన బిల్లులను క్లియర్ చేశారు. కానీ.. రూ.లక్షల్లో ఉన్న బిల్లులను మాత్రం క్లియర్ చేయడం లేదు. పలు ఉద్యోగ సంఘాల నేతలు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని, ఆర్థిక శాఖను పర్యవేక్షించే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కూడా కలిసి బిల్లులను క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు

**పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే –23 అక్షరం న్యూస్**

జిల్లాలోని ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ గురువారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సంచాలకులు/ వరంగల్ హెచ్.ఆర్.డి. రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యుత్ అధికారులతో కలిసి బుధవారం తనిఖీ చేయడం జరిగిందని, సింగరేణి ప్రభుత్వ వైద్య కళాశాలలో 320 కేవిఎ జనరేటర్ అందుబాటులో ఉందని, ఏదైనా సాంకేతిక ఇబ్బంది వల్ల విద్యుత్ సరఫరా అవాంతరం ఏర్పడినప్పుడు జనరేటర్ ను ఉపయోగిస్తున్నట్లు వైద్య కళాశాల వర్గాలు తెలిపారన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యుత్ సరఫరాకు సంబంధించి సమస్య ఉంటే విద్యుత్ అధికారులతో సంప్రదించడానికి ప్రత్యేక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తున్నామని, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని, ఆసుపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# మేడిగడ్డ పనుల పరిశీలనకు సీఎం..

**హైదరాబాద్, మే 23 (అక్షరం న్యూస్):**

మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద జరుగుతున్న మరమ్మతు పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించనున్నారని, ఈ మేరకు సీఎం నాలుగైదు రోజుల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల వద్ద జరుగుతున్న పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ఈ భేటీలో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ డైరెక్టర్ (ఇరిగేషన్) దేశాయ్, ఆ సంస్థకు చెందిన ఇతర ప్రతినిధులు, నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నిపుణుల కమిటీ ఇచ్చిన మధ్యంతర నివేదిక ప్రకారమే మరమ్మతులు జరపాలని, ఈ పనులన్నీ వానాకాలంలోపు పూర్తిచేసి బ్యారేజీని కాపాడుకోవాలని ఉత్తమ్‌కుమార్ స్పష్టం చేశారు.

కుంగిన ఏడో బ్లాకులోని గేట్లను ఎత్తే ప్రక్రియ చేపడుతున్నామని, బ్యారేజీకి గ్రౌటింగ్ పూర్తిచేసి, ఏడో బ్లాకుకు దిగువ భాగంలో షీట్‌ఫైల్స్ వేస్తామని ఈ సందర్భంగా ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు. దెబ్బతిన్న పిల్లర్లకు చెందిన గేట్లను కూడా ఎత్తుతామని, షీట్ ఫైల్స్‌ను ఇప్పటికే దిగుమతి చేసుకున్నామన్నారు. రాత్రనక, పగలనక మేడిగడ్డ బ్యారేజీ వద్ద పనులు చేస్తున్నామని, వానాకాలంలో వరద సాఫీగా వెళ్లిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నామని నివేదించారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో జరుగుతున్న మరమ్మతులను అధికారులు మంత్రికి వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మీద తదుపరి అధ్యయనంపై ప్రతిపాదనలను తమ ఉన్నతాధికారులకు నివేదిస్తామని పుణెకు చెందిన కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస)కు చెందిన భూభౌతిక, భూసాంకేతిక, నాన్ డిస్ట్రక్టివ్ విభాగాలకు చెందిన ముగ్గురు నిపుణులు నీటిపారుదల శాఖ అధికారులకు తెలిపారు. ఈఎన్‌సీ (జనరల్) జీ అనిల్‌కుమార్, ఈఎన్‌సీ (ఓ అండ్ ఎం) బీ నాగేంద్రరావుతో వారు భేటీ అయ్యారు. 2 రోజుల తమ పర్యటనలో పరిశీలించిన అంశాలపై డైరెక్టర్‌కు ప్రతిపాదనలు అందిస్తామని తెలిపారు.

# 2047 వరకు కష్టపడతా!

ప్రస్తుతం 74 ఏళ్ల వయసున్న మోదీ ఈ వ్యాఖ్యల ద్వారా మరో రెండు దశాబ్దాలు దేశ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉంటానని పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 400 సీట్ల నినాదం బీజేపీది కాదని, జనం నుంచి వచ్చిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల పాలనలో ఇతర పార్టీల నుంచి వచ్చిన మద్దతును గమనిస్తే తాము 400 బలాన్ని ఎప్పుడో సంతరించుకున్నామని స్పష్టమవుతుందని చెప్పారు. ఎన్నికల సంఘం సమానావకాశాలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ చేసిన విమర్శలకు స్పందిస్తూ 1991లో రాజీవ్‌గాంధీ హత్యకు గురైనపుడు అప్పటి ఎన్నికల కమిషనర్ టీఎన్ శేషన్ పోలింగ్‌ను 22 రోజుల పాటు వాయిదా వేశారని ప్రధాని గుర్తు చేశారు. అది సమానావకాశాల కిందకు వస్తుందా? అని ప్రశ్నించారు. అదే శేషన్ 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా అద్వాణీ మీద పోటీ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీ, జార?ండ్ ముఖ్యమంత్రులను తాను జైలుకు పంపలేదని, కోర్టులు పంపాయని చెప్పారు. యూపీఏ పదేళ్ల పాలనలో ఈడీ 34 లక్షల రూపాయలు పట్టుకుందని, అవి పిల్లాడి స్కూల్ బ్యాగులోకి కూడా రావని అన్నారు. అదే, తన పదేళ్ల పాలనలో ఈడీ 2200 కోట్ల రూపాయలు పట్టుకుందని, వాటిని తరలించడానికి 70 టెంపోలు కావాలని వ్యాఖ్యానించారు. 2014లో అవినీతిని అంతం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చానని, ఆ విషయంలో ఎంత పెద్ద వాళ్లనైనా వదిలేదని లేదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వం చిన్న పిల్లల చేత కూడా వన్ ప్లస్ వన్ ఆఫర్‌తో పెద్ద ఎత్తున మద్యం తాగించేందుకు పథకం వేసిందని చెప్పారు.

# ఏపీ, తెలంగాణ భవన్‌లలో రాహుల్ సందడి

న్యూఢిల్లీ, మే 23(అక్షరం న్యూస్): కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్‌లలో సందడి చేశారు. ఢిల్లీ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరిరోజున బిజీబిజీగా ఉన్న రాహుల్ మధ్యాహ్న భోజనం చేసేందుకు ఏపీ, తెలంగాణ భవన్‌లకు వచ్చి ఆశ్చర్యపరిచారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పార్టీ స్థానిక నేతలతో కలిసి మెస్‌లో భోజనం చేశారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగారు. అభిమానంతో ఇచ్చిన మామిడి పండ్లను సంతోషంగా స్వీకరించారు. అనంతరం మీడియాతో రాహుల్ మాట్లాడుతూ.. జూన్ 4 తర్వాత ఇండియా కూటమి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోని 90్జ పేద వర్గాలకు చెందిన ప్రజలు ఎన్నికల్లో తమ వెంటే ఉన్నారన్నారు. ఢిల్లీలోని మొత్తం ఏడు ఎంపీ సీట్లు ఇండియా కూటమే గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవిని వెంటపెట్టుకుని కన్నాట్ ప్లేస్‌లో ఒక ఐస్‌క్రీం పార్లర్‌కు వెళ్లారు. మల్లు రవికి ఐస్‌క్రీం తినిపించారు.

మోదీని మానసిక వైద్యుడికి చూపించాలి

తాను సత్కారణంతో దేవుని సా?ధనంగా భూమిపైకి వచ్చానంటున్న ప్రధాని మోదీని మానసిక వైద్యుడి వద్దకు తీసుకెళ్లాలని రాహుల్‌గాంధీ అన్నారు. మహిళలు రెండో తరగతి పౌరులని బీజేపీ నమ్ముతోందని, ఆ పార్టీ మాతృసంస్థ అయిన ఆర్ఎసఎస్ తన శాఖల్లోకి మహిళలను అనుమతించదని విమర్శించారు. గురువారం ఢిల్లీలో జరిగిన పలు సమావేశాల్లోనూ, మెట్రో రైలులో ప్రయాణికులతోనూ ఆయన మాట్లాడారు. "కరోనా కాలంలో ప్రజలు గంగాతీరంలో చనిపోయారు. వేలాదిమంది ఆస్పత్రుల ముందు కన్నుమూశారు.. మరి భగవంతుడు పంపిన మోదీ ఆ సమయంలో ఏం చేశారు?" అని రాహుల్ ప్రశ్నించారు.

# బుద్ధుడి బోధనలే స్ఫూర్తి..

సమాజంలో శాంతి స్థాపన కోసం బయల్దేరాడని గుర్తు చేశారు. బిహార్‌లోని గయలో మొదలైన బౌద్ధం 2,500 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచానికి నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని, బౌద్ధం గొప్పతనం దీని ద్వారా తెలుస్తుందని సీఎం చెప్పారు.

దేశానికి బౌద్ధ సందేశం చాలా అవసరం

ప్రస్తుతం మన దేశంలో, రాష్ట్రంలో భావోద్వేగాల ఆధారంగా మనుష్యుల మధ్య వైషమ్యాలను పెంచే పరిస్థితులు నెలకొన్నాయని ఇటువంటి సందర్భంలో బుద్ధుని సందేశం దేశానికి చాలా అవసరమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సమాజంలో పెరుగుతున్న అశాంతి, అసూయ వంటి ధోరణులను అధిగమించి సమాజానికి మేలు చేకూర్చే మంచి ఆలోచనలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు బుద్ధుడి బోధనలతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేయాలని సూచించారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతీ ఒక్కరికి చేరవేయడానికి తాను వ్యక్తిగతస్థాయిలోనూ, ప్రభుత్వ పరంగానూ అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని సీఎం హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బౌద్ధ బిక్షువులకు తగిన గౌరవం ఉంటుందని చెప్పారు.

ప్రపంచ దేశాల్లోని బౌద్ధ బిక్షువులతో కలిసి రాష్ట్రంలో ఏదైనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే సహకారం అందిస్తామని తెలిపారు. మహేంద్రహిల్స్ మహాబోధి బుద్ధవిహార్‌కు కావలసిన అభివృద్ధి పనులు, ధ్యానమందిరం నిర్మాణాలకు రూ.కోటి 30 లక్షలు అవుతుందని అంచనాలు వేశారని, ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆ ప్రతిపాదనను పరిశీలించి ప్రభుత్వం నుంచి మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహాబోధి బుద్ధవిహార్‌కు రావటం ద్వారా గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బౌద్ధ సాధువులను, భిక్షువులను సీఎం సత్కరించారు. అష్టాంగమార్గం అనే పుస్తకాన్ని విష్కరించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ప్రముఖులు ఆంజనేయరెడ్డి, రావుల ఆంజయ్య భిక్ష గురూజీలతోపాటు అడిషనల్ డీజీపీ శివధర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, శ్రీగణేశ్ తదితరులు పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 2568 బుద్ధ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఎండీ రమేషనాయుడు మాట్లాడుతూ, గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయమని కొనియాడారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి రచించిన బుద్ధుని మొదటి ప్రవచనం,

# మోసం కాంగ్రెస్ నైజం

జయశంకర్ భూపాలపల్లి, మే 23 /కొడిమ్యాల: రైతులను మోసం చేయడమే కాంగ్రెస్ నైజమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటూ కాంగ్రెస్ మంత్రి రైతులను కుక్కలతో పోల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సన్నాలతోపాటు దొడ్డు రకానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకొని రైతులకు రూ.500 బోనస్ ఇచ్చేవరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

గురువారం ఆయన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్య విక్రయించేందుకు వచ్చిన రైతులతో హరీశ్‌రావు మాట్లాడారు. వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామంటూ బాండు పేపర్లు రాసిచ్చారని, వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామంటూ రైతులకు సెల్‌ఫోన్ మెసేజ్‌లు పెట్టారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చాక రైతుల గుండెల మీద తన్నుతున్నది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాదా? అని నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు బోనస్ గురించి మాట్లాడకుండా, ఓట్ల డబ్బాలకు సీల్ వేసిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి సన్నాలకే బోనస్ అంటూ కొర్రీలు పెడుతున్నదని ధ్వజమెత్తారు.

జగిత్యాల జిల్లాలో యాసంగిలో 3,00,723 ఎకరాల్లో వరి పంట వేశారని, ఇందులో దొడ్డు వడ్లు 3 లక్షల 73 ఎకరాల్లో వేస్తే.. 650 ఎకరాల్లో మాత్రమే సన్న వడ్లు పండించారని చెప్పారు. 99% మంది రైతులు దొడ్డు వడ్లు పండించగా, 0.6% మాత్రమే సన్న వడ్లు సాగు చేశారని తెలిపారు. రైతులు సన్న వడ్లను ఇంటి అవసరాలకు మాత్రమే పండిస్తారని, కొనుగోలు కేంద్రాలకు తెచ్చి అమ్ముకునేంత పండించరని తెలిపారు. సన్న వడ్లు బయట అమ్ముకుంటే క్వింటాకు రూ.2,800 నుంచి రూ.3,000 వరకు వస్తున్నదని, ఇది ప్రభుత్వం ఇచ్చే బోనస్ కంటే ఎక్కువేనని రైతులు చెప్తున్నారని తెలిపారు.

ఎకరం భూమిలో దొడ్డు రకం 27 క్వింటాళ్ల వరకు పండితే, సన్న రకం 15 క్వింటాళ్ల వరకే దిగుబడి వస్తున్నదని వివరించారు. సన్న రకంలో పంట దిగుబడి దాదాపు 7 నుంచి 8 క్వింటాళ్ల వరకు తక్కువగా వస్తున్నదని చెప్పారు. సన్నాలకు రోగాలు ఎక్కువగా సోకడంతో పెట్టుబడి వ్యయం పెరుగుతున్నదని, కాలపరిమితి కూడా నెల ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

రాష్ట్రంలోని రైతుల్లో 90% మంది దొడ్డు వడ్లు పండిస్తారని తెలిపారు. 100 రోజుల్లో రైతులకు రూ.500 బోనస్, రైతుభరోసా ఎకరానికి రూ.15,000, రూ.2 లక్షల రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా ధాన్యం కొనడం కూడా ప్రభుత్వానికి చేత కావడం లేదని మండిపడ్డారు.

గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం 67 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 37 లక్షల టన్నులకు మించి కొనలేదని చెప్పారు. దీంతో రైతులు ప్రైవేట్‌కు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక మంత్రేమో రైతుబంధు డబ్బులు అడిగితే చెప్పుతో కొడతా అంటున్నారని, మరో మంత్రేమో రూ.500 బోనస్ గురించి ప్రశ్నిస్తే..

'మొరుగుతున్నారంటూ' రైతులను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మంత్రులు హైదరాబాద్‌లో ఏసీల్లో కూర్చోవడం కాదని, కొనుగోలు కేంద్రాల్లో తిరుగుతూ ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించాలని, తడిసిన ధాన్యాన్ని కూడా త్వరగా తూకం వేసేలా చూడాలని హితవు చెప్పారు. రైతులకు భయపడి మంత్రులు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని ఎద్దేవా చేశారు.

గోడు వెళ్లబోసుకున్న రైతులు

కమలాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీశ్‌రావుతో అక్కడ ఉన్న రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. 15 రోజులుగా సుమారు 20 లారీలకుపైగా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నదని రైతులు వాపోయారు. పొద్దంతా ఎండబోస్తున్నామని, రాత్రి వచ్చే వానకు మళ్లీ తడుస్తున్నదంటూ తమ కష్టాలు చెప్పుకున్నారు. తేమ శాతం 16, 17 ఉండాలని అధికారులు చెప్తున్నారని, రోజూ వర్షాలు పడి తడుస్తుంటే అది ఎలా సాధ్యమని ఆవేదన వ్యక్తంచేశారు.

నాయకులు, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని, ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని వాపోయారు. వర్షాలకు పక్కనే ఉన్న చెరువులోకి ధాన్యం కొట్టుకుపోయేలా ఉన్నదని, కనీసం కటింగ్‌తో తీసుకోమని కోరినా వినేవారు లేరని ఆక్రందించారు. కేసీఆర్ ప్రభుత్వం ధాన్యం తెచ్చిన మూడు రోజుల్లోనే కొనుగోలు చేసేదని గుర్తుచేసుకున్నారు. వెంటనే హరీశ్‌రావు జాయింట్ కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. 'ప్రతి గింజా కొంటాం.. తడిసిన ధాన్యం కొంటాం' అంటూ ప్రకటనలు చేస్తున్నారు. మరి కమలాపూర్‌లో పరిస్థితి ఏమిటి? 20 రోజులుగా వర్షాలకు ధాన్యం తడుస్తున్నా ఎందుకు కొనుగోలు చేయడం లేదు?' అని కలెక్టర్‌ను ప్రశ్నించారు. మూడు రోజుల్లో ధాన్యం మొత్తం లిఫ్ట్ చేయాలని కోరారు.

సన్నాలు పండిస్తే అప్పులే

హరీశ్‌రావుతో రైతులు

కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో హరీశ్‌రావు కొద్దిసేపు సంభాషించారు. ఈ సందర్భంగా ఒక్కో రైతు తన బాధను హరీశ్‌రావుకు చెప్పుకున్నారు. ప్రభుత్వం సన్నాలకు మాత్రమే రూ.500 బోనస్ ఇస్తుందట.. మీరేమంటారు? అని హరీశ్‌రావు రైతులను అడుగగా.. 'సన్నాలు తిండికి మాత్రమే పండిస్తాం. సన్నాలకు పెట్టే పెట్టుబడి గవర్నమెంట్ ఇస్తుందా? సన్నాలు మాకు గిట్టుబాటు కాదు. సన్నాలు పండిస్తే అప్పులపాలే. వాళ్లు బోనస్ ఇవ్వకున్నా బాధలేదు. మా ధాన్యం కొంటే అదే పదివేలు' అంటూ రైతులు ముక్తకంఠంతో జవాబిచ్చారు.

## ప్రభుత్వ ఉద్యోగికి నాలుగేళ్ల జైలు..
## తీర్పునిచ్చిన ఏసీబీ ప్రత్యేక కోర్టు



కరీంనగర్ : ఎరువుల దుకాణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి వద్ద లంచం తీసుకుంటూ పట్టుబడ్డ నేరంలో నిందితుడు అధికారి అన్నారెడ్డి ప్రాణవేందర్‌రెడ్డికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోరు న్యాయమూర్తి కుమార్‌వివేక్ గురువారం తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన దైవాల శ్రీనివాస్ 2013 ఆగస్టు 27న అదే గ్రామంలో ఎరువుల దుకాణం అనుమతి కోసం కరీంనగర్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నాడు.

కరీంనగర్ ఏడీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అన్నారెడ్డి ప్రాణవేందర్‌రెడ్డి శ్రీనివాస్ దరఖాస్తు చేసుకున్న ఫైలును పై అధికారులకు పంపి అనుమతి ఇప్పించేందుకు రూ.3 వేల లంచం ఇవ్వాలని తెలిపాడు. దీంతో శ్రీనివాస్ చేసేదేమీ లేక కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచనపై 2013 సెప్టెంబర్ 5న శ్రీనివాస్ కరీంనగర్‌లోని ఏడీ కార్యాలయానికి వెళ్లి లంచంగా అడిగిన డబ్బులు ఇవ్వగా, తీసుకున్న ప్రాణవేందర్‌రెడ్డిని ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
అతనిపై కేసు నమోదు చేశారు. ఏసీబీ డీఎస్పీ ఈ కేసుపై దర్యాప్తు జరిపారు. సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిశోర్‌కుమార్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జడ్జి వివేక్ కుమార్ నిందితుడు ప్రాణవేందర్‌రెడ్డికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రస్తుతం ప్రాణవేందర్‌రెడ్డి గంగాధర వ్యవసాయ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది.

## కరీంనగర్ జిల్లాలో విషాదం..
## కరెంట్ షాక్‌తో తల్లీకూతుళ్ల మృతి



రాంనగర్, మే 23 : కరీంనగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. కరెంట్ షాక్‌తో తల్లీకూతుళు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఒడిశాకు చెందిన విద్యాధర్ బిందానికి ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్య చింతకుంటలోని ఇటుక బట్టీలోనే ఉంటూ అక్కడే ఆమె కూతురు బాబీ బిందాని(18), కొడుకు దశరథ్ బిందానితో కలిసి ఉంటున్నది. విద్యాధర్ చిన్న భార్యతో కలిసి వేరే ఇంట్లో ఉంటూ వేరే ఇటుక బట్టీలో పని చేస్తున్నాడు. కాగా, బుధవారం రాత్రి పనులకు వెళ్లి వచ్చిన బేని బిందాని ఇంట్లో నిద్రించగా ఉదయమే సమీపంలో ఉండే జగన్నాథ్ అనే వ్యక్తి పనికి పోయేందుకు నిద్రలేపేందుకు వెళ్లాడు. తలుపు తట్టడంతో విద్యుత్ షాక్ రాగా వెంటనే కేకలు వేసి విద్యాధర్‌కు సమాచారం ఇచ్చాడు.అకడికి చేరుకున్న విద్యాధర్ కరెంటు వైర్లు తొలగించి లోనికి వెళ్లి చూడగా అతని పెద్ద భార్య బేని బిందాని, కూతురు బాబి బిందాని విద్యుత్ షాక్‌తో మృతిచెంది ఉన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా వారు అకడికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం కోసం కరీంనగర్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

## వరంగల్ కలెక్టర్ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ అకౌంట్




వరంగల్, మే 23 : సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా కేంద్రంగా సామాన్యులతోపాటు సంపన్న వర్గాల ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఫేక్ అకౌంట్లు సృష్టించి ఆర్థికంగా దోచుకుంటున్నారు. ఇందులో భాగంగా సైబర్ నేరగాళ్లు వరంగల్ కలెక్టర్ పీ (ప్రావీణ్య )పేరుతో నకిలీ ఫేస్ బుక్ అకౌంట్ ఓపెన్ చేసి డబ్బులు కావాలంటూ ఫేక్ మెసేజ్ పెట్టారు.
దీంతో స్పందించిన కలెక్టర్ మోసపూరితమైన మెసేజ్‌లను నమ్మొద్దని తెలిపారు. 94776414080 శ్రీలంక నంబరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్ పే చేసి స్క్రీన్‌షాట్ షేర్ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. తన పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దన్నారు. ఇలాంటి మెసేజ్‌లు వస్తే ఆ అకౌంట్‌ను బ్లాక్ చేయాలని తెలిపారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లలో లోపాలు
## సహజమే : సివిల్ సప్లై కమిషనర్




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని సివిల్ సప్లై కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు జరగడం సహజమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై చౌహాన్ మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా లేదా అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

## కెమికల్ ఫ్యాక్టరీలో పేలిన బాయిలర్
### నలుగురు దుర్మరణం



మహారాష్ట్ర థానే డొంబివాలిలో ఉన్న ఓ కెమికల్ ఫ్యాక్టరిలోని బాయిలర్‌లో గురువారం మధ్యాహ్నం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి ఫ్యాక్టరిలో భారీగా మంటలు చెలరేగాయి. పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పొగలు వ్యాపించాయి. భారీగా ఎగిసిన పడిన మంటలు మరో రెండు బిల్డింగ్‌లకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా.. 25 మంది గాయపడ్డారు. దీంతో సమాచారం అదుకున్న ఫైర్ సిబ్బంది ఘటనాస్థలాని?కి చేరుకొని 15 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పుతున్నారు. ఫ్యాక్టరి భవనంలో చిక్కుకున్న 8 మందిని సురక్షితంగా రెస్క్యూ చేసి పోలీసులు కాపాడారు. ఈ ప్రమాదంలో పలు వాహనాలు, పక్కనే ఉన్న కొన్ని ఇళ్లు పాక్షికంగా కాలిపోయాయి%ౌ% దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది..

## నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెం టరీ పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తారు. వార్షిక పరీక్షల్లోనూ విద్యా ర్థులకు ఇదే వెసులుబాటు కల్పించారు. శుక్రవారం నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలు ఉదయం 9:05 గంటలు, మధ్యాహ్నం 2 : 25గంటల వరకు వచ్చేవారిని పరీక్ష రాసేందుకు అనుమతి స్తారు. ఆ తర్వాత వచ్చేవారిని అస్సలు అనుమతించరు.
జూన్ 3 వరకు జరిగే ఈ పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం 2 : 30 గంటల నుంచి సాయంత్రం 5 : 30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు నిర్వహిస్తారు. మొత్తం 4.6 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 900 పరీక్షాకేంద్రాలను ఇంటర్‌బోర్డు ఏర్పాటు చేసింది. విద్యార్థులు https://tsbie.cgg.gov.in వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని
## సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి



నిజామాబాద్ : తెలంగాణలో హైదరాబాద్ తర్వాత ట్రాన్స్ జెండర్లకు నిజామాబాద్‌లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఓపి సేవలు అందుబాటులోకి వచ్చాయని, జిల్లాలోని ప్రతి ఒక్క ట్రాన్స్ జెండర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండవ అంతస్తులో ట్రాన్స్ జెండర్‌ల ప్రత్యేక ఓపి క్లినిక్‌ను ఆమె ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు నిత్యం ఎన్నో రకాల ఆరోగ్య సమస్యల తో ఇబ్బందులు పడి ఎక్కడ తమ ఆరోగ్య సమస్యలు ఏ డాక్టర్‌కు ఏ ఆసుపత్రిలో చూపించుకోవాలో తెలియక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి కోసం చక్కని పరిష్కారం చూపే విధంగా ఈ ఓపి సెంటర్ ను ప్రారంభించడం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ ప్రతిమ రాజు సంవత్సరం పాటు ఈ క్లినిక్ కోసం ఎంతో కష్టపడి పని చేశారని వారి కష్టానికి ఈరోజు ఫలితం దక్కిందన్నారు.
జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు నిర్భయంగా ఇకనుండి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య చెకప్ చేసుకోవాలని సూచించారు ఏ ఒక్కరు కూడా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడొద్దని ఆమె కోరారు. అదేవిధంగా ఆరోగ్యకరమైన చికిత్స కోసం వస్తే తమ ఆరోగ్య సమస్యలు ఎక్కడ బయటపడతాయోనని కొందరు భయపడతారని అలాంటి భయపడాల్సిన అవసరం ఏమీ లేదని మీ ఆరోగ్యపరమైన వివరాలను పూర్తిగా గోప్యతను వైద్యులు, ఆసుపత్రి సూపర్డెంట్ బాధ్యత వహించి మీ వివరాలను ఎవరికి తెలియనివ్వకుండా ఉంచుతారన్నారు.
అనంతరం సూపరిండెంట్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యం ఎంతో మందికి వైద్య సేవలు అందిస్తున్నామని ఇకనుంచి ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రత్యేకంగా ఓ పి వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఓ పి వైద్య సేవలు అందిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కోటేశ్వరరావు, ట్రైనీ ఐపీఎస్ శేషాద్రి రెడ్డి, స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ స్టాఫ్, ట్రాంజెండర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కొత్త లోగో విడుదల చేయలేదు
### అదంతా అవాస్తం-ఆర్టీసీ ఎండీ సజ్జనార్



హైదరాబాద్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీఎస్ ఆర్టీసీ లోగోను మార్చినట్లు సోషల్ మీడియాలో కొత్త లోగో ఫోటోలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. కొత్త లోగో విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదు. అధికారికంగా ఇప్పటివరకు కొత్త లోగోను సంస్థ విడుదల చేయలేదు. టీజీఎస్‌ఆర్టీసీ కొత్త లోగో అంటూ సోషల్ మీడియాలో ప్రచారంచేస్తోన్న లోగో ఫేక్. ఆ లోగోతో సంస్థకు ఎలాంటి సంబంధం లేదు. కొత్త లోగోను సంస్థ రూపొందిస్తోంది. కొత్త లోగోను టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఇంకా ఫైనల్ చేయలేదని సజ్జనార్ ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ కీలక నేత దారుణ హత్య



కొల్లాపూర్ : బీఆర్ఎస్ కీలక నేత దారుణ హత్యకు గురయ్యాడు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుడు శ్రీధర్ రెడ్డి (53) దారుణ హత్యకు గురయ్యాడు.తమ గ్రామానికి సమీపంలో ఉన్న వ్యవసాయ పొలం మిరపకాయల కళ్ళం వద్ద నిద్రించిన శ్రీధర్ రెడ్డిని గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో గొడ్డళ్లతో నరికి చంపారు.గురువారం ఉదయం చుట్టుపక్కల వారు విషయం తెలుసుకున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ శ్రీధర్ రెడ్డి కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా పోలీసులు గుర్తించారు. అయితే శ్రీధర్ రెడ్డి హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులుదర్యాప్తు చేస్తున్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో చిరుత సంచారం
### జంకుతున్న జనాలు



నాగర్‌కర్నూల్ : జిల్లాలో చిరుత సంచారం కలవర పెడుతుంది. తూడుకుర్తి గ్రామంలో చిరుత సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. గత సాయంత్రం తూడుకుర్తి, సర్కార్ పేట గ్రామ ప్రజలు పొలాలకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జింకలను తరుముతూ పులి కనిపించిందని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు.ఫారెస్ట్ అధికారులు అక్కడికి చేరుకొని గంగారం అటవీ ప్రాంతంలో సోలార్ బోర్ల వద్దకు జింకల గుంపులు ఎక్కువగా వస్తుంటాయని ఆ జింకల కోసం నాలుగు చిరుతపులు సంచరిస్తున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. తూడుకుర్తి పరిసర ప్రాంతాల్లోకి ఒంటరిగా వెళ్లకూడదని గ్రామస్తులకు చాటింపు వేయించి అప్రమత్తం చేశారు.

## వానాకాలం సీజనుకు ఎరువులు సిద్ధం..



హైదరాబాద్, : మరో వారం రోజుల్లో రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం, ఆ తర్వాత ఖరీఫ్ సాగు ఊపందుకోనున్న నేపథ్యంలో రైతుల అవసరాలకు మేర అసవరమైన ఎరువులు, క్రిమిసంహారక మందులను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈసారి సరికొత్తగా నానో యూరియా (ద్రవరూపంలో ఉండే యూరియా)ను కూడా అందుబాటులోకి తెచ్చింది.
దాదాపు 10వేల టన్నుల నానో యూరియాను అందుబాటులో ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఖరీఫ్‌లో అన్ని రకాల ఎరువులు కలిసి దాదాపు 10లక్ష మెట్రిక్ టన్నుల మేర అవసరమవుతాయని వ్యవసాయశాఖ పరిధిలోని మార్క్‌ఫెడ్ అంచనా వేసింది. అందుకు తగిన విధంగా ఎరువులను సిద్ధం చేసి ఉంచినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.
మునుపెన్నడూ లేని రీతిలో యూరియా 6.30లక్షల మెట్రిక్ టన్నులు, డీఏపీ 78వేల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4 లక్షల మెట్రిక్ టన్నులు, పోటాష్ 26వేల మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 15వేల మెట్రిక్ టన్నుల మేర అందుబాటులో ఉన్నాయి. ప్రతీ ఏటా రాష్ట్రంలో ఖరీఫ్, రబీలో వరి, పత్తి పంటలు పెద్ద విస్తీర్ణంలో 'సాగవుతాయి. అందులో వరి 66 లక్షల ఎకరాల్లో, పత్తి 60.53లక్షల ఎకరాల్లో సాగవుతుందని అంచనా.

## జగిత్యాలలో కారును ఢీకొట్టిన లారీ..
## కొడుకు మృతి, తండ్రికి తీవ్ర గాయాలు

జగిత్యాల : జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం మండలంలో జగిత్యాల-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గత అర్ధరాత్రి కారు-లారీ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో వెళ్తున్న ఒకరు మరణించగా మరొకరికి తీవ్ర గాయలయ్యాయి. బాధితులిద్దరూ మెట్‌పల్లి పట్టణానికి చెందిన తండ్రీ కొడుకులుగా పోలీసులు గుర్తించారు.
ఈ ప్రమాదంలో కొడుకు సాయి అక్షయ్ అక్కడికక్కడే మరణించగా, తండ్రి శివరామకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. తండ్రీకొడుకులు కారులో హైదరాబాద్ నుంచి మెట్‌పల్లికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టు మార్టానికి, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



# వరంగల్ గాంధీ ఆస్పత్రిని సందర్శించిన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ జిల్లా/ ఎంజీఎం / అక్షరం న్యూస్ : తిరుమలలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారము వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని నాగేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించాడు. అనంతరం నాయన రెడ్డి మాట్లాడుతూ.ఎంజీఎం లో జనరేటర్ల పై నడుస్తుంటే కూడా పెద్ద భూతద్దంలో పెట్టి చూపించారు.తిరుపతిలో ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి నాకు ఫోన్ చేశారు,కరెంటు పోయేది మన చేతిలో లేదు,అక్కడ ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగలేదనీ వెంటనే విచారణ చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశాడు.నాలుగు గంటలు పోయిన కరెంట్ గురించే మాట్లాడుతున్నారు తప్ప ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి గురించి మాట్లాడడం లేదు,ప్రకృతి వైపరీత్యము కారణంగా కరెంటు పోయింది.విచారణ జరిపించి వెంటనే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నాడు.ఏం.జి.ఏం లో రిటైర్మెంట్ తప్ప రేకురిట్ మెంట్ లేదు.10 సంవత్సరాల నుండి ఎంతవరకు ఏం.జి.ఏం లో రిక్రూట్ మెంట్ లేదు అని గుర్తు చేశాడు.హాస్పిటల్ లో అతి ఖరీదైన్ పరికరాలు వాడక వ్యారంటి అయిపోయి తుప్పు పట్టినవి మీ వల్ల కాదా అప్పుడెందుకు మీరు మాట్లాడ లేదు అని ప్రశ్నించాడు.పరకాల నియోజకవర్గం సంగెం లో టెక్స్టైల్ పార్క్ పేరిట రైతుల భూములను గుంజుకొని వారి నోటిలో మట్టి కొట్టింది నువ్వు కాదా గుర్తు చేశాడు. కే.సి.ఆర్ కే.టి.ఆర్. వరంగల్ కు ఏం అభివృద్ధి చేసారో చెప్పాలి అన్నాడు.నిధులు ఉన్న వినియోగించుకొని దద్దమ్మ స్థానిక మాజీ ఏం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ అని ఎద్దేవా చేశాడు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్న హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని కే.టి.ఆర్. అంటున్నాడు నేను కే.టి.ఆర్ ను సూటిగా అడుగుతున్నా రెండు పర్యాయాలు అధికారంలో ఉండి మరి మీరు ఎందుకు వరంగల్ ను అభివృద్ధి చేయలేదు అని ప్రశ్నించాడు.మేము మీ లాగా ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేసి ప్రజలను మభ్యపెట్టి మోసం చేయడం లేదు అని అన్నాడు.ఎన్నికలకు ముందు ఏదయితే చెప్పామో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అవి చేస్తున్నాము,ప్రభుత్వం వచ్చి 6 నెలలు అవుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది అని అంటున్నారు కదా నెల రోజులు అసెంబ్లీ సమావేశాలు వాటి తర్వాతా పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చింది ప్రజలు చూస్తున్నరు. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటి స్కీం లను అమలు చేస్తామన్నాడు.దొంగల ముఠా వెంటబెట్టుకొని మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు వచ్చిండు వరంగల్ జిల్లా గురించి మాట్లాడే పర్వత లేదు ఎన్నిసార్లు కరెంటు పోయిందో ఆధారాలతో సహా చూపిస్తున్నారు ఎలుకలు కోరుకొని తింటున్నా కూడా స్పందించని మంత్రులు ఎమ్మెల్యేలు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది అన్నాడు.నిన్న సాయంత్రం కూడా సీఎంతో చర్చించాం ఎంజీఎం కు తీసుకువచ్చిన ఎక్విప్మెంట్ చెదలు పట్టిపోతున్నాయి యువరాజు మాటలు ప్రజలు నమ్మరు అన్నాడు.సెంట్రల్ జైలు కూల్చివేసి 700 కోట్లు ఎత్తుకుపోయారు ఎమ్మెల్యేలు జిల్లా మీద పడి దోచుకు తిన్నారు అన్నాడు.మాలాంటి వాళ్లపై మర్డర్ కేసులు పెట్టించారు అక్రమ కేసులు మోపారు24 అంతస్తుల



దవకాల ఎందుకు కడుతున్నావు,ఎంజీఎం రిటైర్మెంట్ ప్రొఫెసర్లు తప్ప రిక్రూమెంట్ లేదన్నాడు.పరకాలలో వంద ఎకరాలు టెక్స్టైల్ వర్క్ కడతా అన్నావు నువ్వు వరంగల్ లో ఏమి అభివృద్ధి చేసావో చెప్పాలి అన్నాడు.స్మార్ట్ సిటీ నిధులు మునిగిపోతున్నాయి మీరు తెచ్చిన నిధులు ఎంతో చెప్పాలికాంట్రాక్టర్ల దగ్గర పర్సంటేజీలు తీసుకుంటున్నారు.వరంగల్ అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యేలు అందరం కలిసి పనిచేస్తున్నాము,అభివృద్ధి చేసి మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతా ఆగస్టు లోపు రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారు అని తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ టి. అశోక్ రావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, రాములు, మామిండ్ల రాజు, చీకట్ శారదా అనంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, పుప్పాల ప్రభాకర్, వీరగంటి రవీందర్, సీనియర్ నాయకులూ బిన్నీ లక్ష్మణ్, నలుబోల సతీష్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పులి అనిల్ కుమార్, గుంటి స్వప్న, మొహమ్మద్ అంకుష్, ఏం.వి. రాజు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎం.ఎఫ్.టి ద్వారా చేపడుతున్న ఏజెన్సీలన్నీ సకాలంలో పనులు పూర్తి చేయాలి

డిఎం.ఎఫ్.టి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.23 /అక్షరం న్యూస్

డిఎం.ఎఫ్.టి ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను ఏజెన్సీలన్నీ సకాలంలో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ హాలులో జిల్లాలో డిఎంఎఫ్టి (డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ట్రస్ట్) ) ద్వారా చేపడుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారుల తో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో డిఎం. ఎఫ్. టి ద్వారా పనులు చేపడుతున్న ఏజెన్సీలన్నీ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం సాయంత్రం లోగా జిల్లాలో డిఎం. ఎఫ్.టీ ద్వారా చేపడుతున్న పనుల పురోగతి మొదలు పెట్టని పనులు, పురోగతిలో ఉన్న పనులు, పూర్తి అయిన పనులకు సంబంధించి పూర్తి వివరాలు నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే పూర్తి అయిన పనులు అన్నిటికీ క్వాలిటీ కంట్రోల్ నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, పంచాయతీ రాజ్ ఈఈ, ఆర్ అండ్ బి ఈఈ, మిషన్ భగీరథ ఈఈ, మున్సిపల్ కమిషనర్లు, మరియు డి ఈ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూంని పరిశీలించిన రఘురాం రెడ్డి..





ఖమ్మం/ తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం రూరల్: మండలంలోని పొన్నేకల్ వద్దగల కిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూ%శీ%ను కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గురువారం పరిశీలించారు. సిబ్బంది ద్వారా వివరాలు తెలుసుకున్నారు. రఘురాం రెడ్డి వెంట రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ప్రధాన ఎలక్షన్ ఏజెంట్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, నరాల నరేష్ ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు



కోహెడ/సిద్దిపేట,మే 23(అక్షరం న్యూస్)

కోహెడ మండల కేంద్రంలో కిమ్స్ విద్యా సంస్థల%ు%డాక్టర్ పి ఆర్ ఆర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విన్నర్ ప్రైజ్ మనీ 30,000, రన్నర్ ప్రైజ్ మనీ 20,000, వీటితోపాటు విన్నర్ ట్రోఫీ, రన్న ట్రోఫీ,మ్యాన్ ఆఫ్ ద సిరీస్, ప్రతి మ్యాచ్కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ క్రికెట్ టోర్నమెంట్కు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పేర్యాల సాకేత్ రామారావు గారు హాజరై బస్వాపూర్ మరియు కుందనానిపల్లె జట్లకు టాస్ వేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు తాజా మాజీ ఉపసర్పంచ్ యాద అశోక్ బైరినేని సుకుమార్ రావు మాజీ వార్డు సభ్యులు కందాల వెంకటేష్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ యువత అధ్యక్షులు పెసరు సుధాకర్ మైపాల్ రెడ్డి గడ్డ మహేష్ ఆర్గనైజర్లు తాడ మహేష్ బండ రాజమౌళి జాలిగం బాలరాజు లింగం యాద చిన్న అశోక్ ఉపేందర్ శరత్ శేఖర్ అనిల్ క్రీడాకారులు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రాగంపేటలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించండి



### -సూపరెండెంట్ ఇంజనీర్ కు వినతిపత్రం సమర్పించిన ఎంపీటీసీ సభ్యుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి/ కరీంనగర్, మే 22 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట లోఓవర్ లోడ్ ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల స్థానంలో అధిక సామర్థ్యం ఉన్నట్రాన్స్ఫార్మర్ లను బిగించాలనిజిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ గంగాధర్ కు జిల్లా విద్యుత్ కార్యాలయంలో రాగంపేట ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై అదనపులోడుతో గృహపకరణాలు చెడిపోవడంతో పాటు తరచుగా ట్రాన్స్ఫార్మర్లు కూడా మొరాయిస్తున్నాయని అన్నారు. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అధిక మోటార్లు ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు అధిక సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లు అమర్చడంలో అశ్రద్ధ కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఎక్కడా లేనివిధంగాచొప్పదండి మండలంలో నాలుగు టు పేజ్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి విఫల ప్రయోగం చేసిన విద్యుత్ అధికారులు వాటిని మార్చడంలో ఏమాత్రం శ్రద్ధ కనబరచడం లేదని ఎన్నిసార్లు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం లో సదరు సమస్యను ప్రస్తావించినప్పటికీ స్థానిక విద్యుత్ సహాయక ఇంజనీర్ విధ్యుత్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లకపోవడం శోచనీయమని టూ ఫెజ్ ట్రాన్స్ఫార్మర్లతో రైతులు కనా కష్టాలు పడుతున్నారని జిల్లా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ రైతుల ఇబ్బందులు గమనించి వాటిని త్రి ఫేస్ ట్రాన్స్ఫార్మర్లుగా మార్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ సభ్యుని ఫిర్యాదు పై నివేదిక సమర్పించవలసిందిగా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్నకొండ సబ్స్టేషన్ సహాయక ఇంజనీర్ ను ఆదేశించారు

## వడ్డదెబ్బకు వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/గంగారం/మే 4 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం గాంధీ నగర్ గ్రామానికి చెందిన ఆవుల కనకయ్య వయస్సు 59వడ్డ దెబ్బ కు శనివారం మధ్యాహ్నం సమయంలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారికి అభిషేకం



చొప్పదండి /కరీంనగర్,మే 22 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి,శ్రీ భాష్యం నవీన్ కుమార్ లు అభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు సాయంత్రం పల్లకి సేవ పూజాల సేవ ఘనంగా నిర్వహించారు. అశేష భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయినారు సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రారంభం నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసాలు అన్నప్రాసన అన్ని రకాల పూజా కార్యక్రమాలను ఆలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు

## కారు బైక్ ఢీ!..వ్యక్తికి తీవ్ర గాయాలు

శంకరపట్నం/ కరీంనగర్/మే 22 (అక్షరం న్యూస్ )



శంకరపట్నం మండలం ఆముదాలపల్లి లో కారు,బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యేక సాక్షుల కథనం.. ఆముదాలపల్లి గ్రామానికి చెందిన పుట్టపాక సమ్మయ్య ఇంటి నుండి కేశవపట్నం ద్విచక్ర వాహనంతో బయలుదేరాడు. గ్రామంలో అంబేద్కర్ భవనం సమీపాన కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో సమ్మయ్య బైకును ఢీ కొట్టింది.ఈ ఘటనలో సమ్మయ్య రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించడంతో ఈఎంటి సతీష్ రెడ్డి,పైలెట్ కాజా ఖలీల్ ఘటన స్థలానికి చేరుకొని సమ్మయ్యకు ప్రాథమిక చికిత్స అందిస్తూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘూమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు చేయూత

శంకరపట్నం/ కరీంనగర్/మే 22 (అక్షరం న్యూస్ )



శంకరపట్నం మండలం మక్త గ్రామంలో ఘూమ ఫౌండేషన్ సీఈవో దుర్గాప్రసాద్, కాత సరోజన,అంకమల్ల కవిత ల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సరుకులు,నగదును అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ సర్పంచి నేలవేణి సుష్మ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఘూమ జిల్లా వైస్ చైర్మన్లు స్వప్న, శోభ,జనరల్ సెక్రెటరీ నరసయ్య, పంజాల శ్రీలత, మరియా,స్వప్న,మంగ,ఈసీ సభ్యులు అమరావతి,అంజలి,తేజ వర్ధన్,కవిత పాల్గొన్నారు.

## డిబిఎల్ కంపెనీ టిప్పర్ లపై చర్యలు ఎక్కడ?

### -వారం రోజుల్లో ముగ్గురిని బలిగొన్న టిప్పర్లు.

శంకరపట్నం/ కరీంనగర్/ మే 22(అక్షరం న్యూస్ )



శంకరపట్నం మండలం మొలంగూర్ జాతీయ రహదారిపై ఘోరమైన ప్రమాదం తప్పింది. ప్రత్యేక సాక్షుల కథనం మేరకు కరీంనగర్-హుజురాబాద్ వెళ్తున్న డిబిఎల్ కంపెనీ టిప్పర్ %ఖూ09ణ%3473 నెంబర్ గల డ్రైవర్ నిర్లక్ష్యంతో కేశవపట్నం-కొత్తగట్టు వెళుతున్న కత్తెరమల్ల అన్వేష్ తన భార్యతో కలిసి బైక్ పైకి వెళ్లడంతో అదుపుతప్పి పడిపోయాడు. వెనకే వస్తున్నా వాహనదారులు టిప్పర్ లారీని సైదాపూర్ ఎక్స్ రోడ్ దగ్గర ఆపడంతో టిప్పర్ డ్రైవర్ పారిపోయాడు.వాహనదారులు పోలీస్ సిబ్బందికి సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ శశిధర్ రాజు టిప్పర్ లారీని స్టేషన్ కి తరలించారు.

## సింగరేణి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిరక్షణకై ఐక్య సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం 23/5/24:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిరక్షణకై కొత్తగూడెంలో ఈరోజు ఐక్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశం కు సింగరేణి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు లిరాసూరి శంకర్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో హెచ్ఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడిపల్లి కృష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు,తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథంలి గారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా వెలుగులు నింపిన కాంట్రాక్ట్ వర్కర్స్ చీకటిలో మగ్గిపోతున్నారని ఆయా యూనియన్ ప్రతినిధులు అన్నారు.ఈ దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు అవుతున్న సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ జీతాలు జీవితాలు మారలేదని ఈ జీవితాల మార్పుకై జరగబోయే మరో పోరాటానికి కార్మికులంతా సన్నద్ధం కావాలని వారన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఏజెండాగా ఓబీలో పనిచేస్తున్న వర్కర్స్,కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు,సోషల్ సెక్యూరిటీ,సాంఘిక భద్రత లాంటి అంశాలపై చర్చించి నిర్ణయాలు చేయడం జరిగింది.భవిష్యత్తు కార్యక్రమాన్ని చర్చించాలని ఈ సమావేశం తీర్మానం చేయడం జరిగింది.ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ నాయకులు ఆసిఫ్,యాకూబ్,సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పరిరక్షణ సంఘం నాయకులు రవి, సాదిక్ ,షకీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాగొంతుక తీన్మార్ మల్లన్నను చట్టసభకు పంపుదాం

- ఓటు అడిగే హక్కును కోల్పోయిన బీజేపీ, బీఆర్ఎస్ ఎస్. కె.సాబీర్ పాషా
- మల్లన్న గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి నూకల రంగారావు
- ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రచారం నిర్వహించిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు....




భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మే.23/ అక్షరం న్యూస్: ప్రజావ్యతిరేక పాలకులను నిలదిస్తున్న తీన్మార్ మల్లన్న ప్రజాగొంతుక అని, ఈ గొంతుకను చట్టసభకు పంపితే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సీపీఐ, కాంగ్రెస్, సీపీఎం, మిత్రపక్షాలు బలపరిచిన వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయం కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ జర్నలిస్టుగా ప్రజా సమస్యలు, పట్టభద్రుల సమస్యలు తెలిసిన మల్లన్న గెలుపు ప్రస్తుత పరిస్తిలో అవసరమన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్సీ ప్రజలకు చేసింది శూన్యమని, గెలిచిన తర్వాత మొఖం చాటేసి వారి నాయకుడికి ఊడిగం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిస్తే వరుస విజయాలు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండుకోట్ల ఉద్యోగాల హామీతో బిజెపి, రెండు లక్షల ఉద్యోగాల హామీతో బిఆర్ఎస్ నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. మధ్యలో కాడి వదిలేసిన బిఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ నుంచి పోటీచేస్తున్న అభ్యర్థికి ఓటుఆడిగే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాల హామీని అమలు చేయకపోగా కోటి మందిని ఉద్యోగాల నుంచి తొలగించి రోడ్డుపాలు చేసిన బీజేపీకి బుద్ది చెప్పాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలుపుకోసం కమ్యూనిస్టు, కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 27న జరగనున్న ఎన్నికలో తీన్మార్ మల్లన్న సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, ఎస్. కె. లాల్ పాషా, జకరయ్య, కాంగ్రెస్ నాయకులు కొమ్మరిరాజు విజయ, రాంబాబు, భార్గవి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు





- పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నా రెండింటితోనే సరిపెట్టిన అధికారులు
- ఈ రెండింటిపైనే చర్యలు తీసుకోవడం పట్ల స్థానికుల అసహనం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 23 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించారు. మున్సిపల్ పరిధిలో రెండు అక్రమ కట్టడాలను గుర్తించి గురువారం కూల్చివేశారు. మున్సిపల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పోలీసుల సహకారంతో కూల్చివేతలను పూర్తిచేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ... మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేదిలేదన్నారు. ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు చేపడితే అక్కడ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో టీపీవో మణిహారిక, హెచ్ ఎండీఏ, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఈ రెండు నిర్మాణాలే ఎందుకు..?

నార్సింగి మున్సిపాలిటీలో గురువారం అధికారులు చేపట్టిన కూల్చివేతలు కంటితుడుపు చర్యలుగా కూడా అనిపించడంలేదు. మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీలో ఉన్న అక్రమ నిర్మాణాలను పూర్తిస్థాయిలో కూల్చివేయాల్సింది పోయి కేవలం రెండింటితో సరిపెట్టడం అధికారుల పనితీరుకు అద్దంపడుతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. మున్సిపాలిటీలో వందలకొద్ది అక్రమ నిర్మాణాలు ఉన్నప్పటికీ అధికారుల చూపు ఈ రెండు నిర్మాణాలపైనే పడిందంటే పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు తెలుపుతున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులను నిలదీస్తే హెచ్ ఎండీఏ అధికారులకు లేఖలు రాశామని, వారు స్పందిస్తే కూలుస్తామని అధికారులు చెప్పడం విచిత్రంగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ విభాగం ఎప్పటికప్పుడు అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిందిపోయి హెచ్ ఎండీఏ అధికారులు వచ్చి చర్యలు తీసుకుంటారని చెప్పడం అధికారుల వైఖరేంటే తెలియడంలేదని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా నార్సింగి మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకే మా మద్దతు..

**తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 23(అక్షరం న్యూస్):

ప్రజా గొంతుక, ఉద్యోగ సమస్యలపై, నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన నిత్యం పోరాడే తీన్మార్ మల్లన్న కు పట్టభద్రుల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ కోరారు. గురువారం మండలంలోని ముల్కనూరులో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం తీన్మార్ మల్లన్నకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈనెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసిందని, గ్రూపు ప్రశ్నాపత్రాలు లీకేజీ చేసి ఉద్యోగాలను అమ్ముకుందని విమర్శించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ వ్యవస్థ పెరిగిపోయిందని, మెగా డీఎస్సీ పేరుతో కాలం వెళ్లదీసిందని ఆరోపించారు. బి ఆర్ ఎస్, బిజెపి లు నిరుద్యోగులకు అన్యాయం చేశారని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన పోరాడే తీన్మార్ మల్లన్న శాసనమండలికి పంపించేందుకు అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# రండి.. ప్రభుత్వ కళాశాలల్లో చేరండి

- ప్రైవేటు కాలేజీలకు దీటుగా విద్యా బోధన
- నీట్, ఐఐటి, జేఈఈ లపై ప్రత్యేక శ్రద్ధ
- ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బండి కుమార్



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 23(అక్షరం న్యూస్):

ప్రైవేట్ కళాశాలలకు మించిన మెరుగైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని ముల్కనూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బండి కుమార్ కోరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరి ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. మోడల్ స్కూల్లో ఇంటర్ లో చేరే విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్తమ విద్యా బోధన ను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరం లో ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నీట్, ఐఐటి, జేఈఈ లతో పాటు సాంకేతిక పరిజ్ఞానం కోసం ట్యాలి, అకౌంటింగ్, ఎమ్మెస్ ఆఫీస్, కమ్యూనికేషన్ ఇంగ్లీష్ లపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక సమయం కేటాయించి విద్యా బోధన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30 వ తేదీ లోపు 10 వ తరగతి పూర్తి అయిన విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దుడ్డు ఆకాష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 23 / అక్షరం న్యూస్ : రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆకాష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుడ్డు ఆకాష్ మాట్లాడుతూ మంత్రి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండడమేకాకుండా ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

- మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 23 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను సహించేదిలేదని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ స్పష్టం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మున్సిపల్ అధికారులు అక్రమంగా వెలిసిన నిర్మాణాలను బందోబస్తుతో కూల్చివేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి రోడ్ నెంబర్ 29 లో అనుమతులకు మించి ఉన్న అంతస్తులను గురువారం తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను చేపట్ట రాదని, ఒకవేళ చేపడితే కచ్చితంగా కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ పాల్గొన్నారు.

## నేడే బీజేఎంసీ మేయర్ ఎన్నిక

**మొదటి మహిళా మేయర్‌గా లతా ప్రేమ్‌గౌడ్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 23 / అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ మేయర్, మొదటి మహిళా మేయర్‌గా లతా ప్రేమ్‌గౌడ్ శుక్రవారం ఎన్నిక కానున్నారు. గత మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేసి అవిశ్వాస తీర్మానం ద్వారా గద్దె దింపారు. దీంతో మేయర్ పీఠం ఖాళీ అయ్యింది. ఈ నేపథ్యంలో ఈ నెల 24న మేయర్ ను ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు శుక్రవారం మేయర్ ను ఎన్నుకోనున్నారు. అవిశ్వాస తీర్మానానికి మద్ధతు తెలిపిన 16మంది కార్పొరేటర్ లు శుక్రవారం జరగనున్న ఎన్నికలో పాల్గొని మేయర్‌కు మద్ధతు ఇవ్వనున్నారు. కాగా మేయర్ అభ్యర్థి మహిళ కావడంతో కార్పొరేషన్‌కు మొదటి మహిళా మేయర్‌గా లతా ప్రేమ్‌గౌడ్ నిలువనున్నారు.

# నిరుద్యోగుల ఉపాధికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న మాత్రమే

**మల్లన్నను శాసనమండలికి పంపితేనే సమస్యలకు పరిష్కారం డీసీఎంఎస్ చైర్మన్ : కొత్వాల**



భద్రాద్రి జిల్లా/పాల్వంచ/ మే.23 /అక్షరం న్యూస్‌బీ తెలంగాణా రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగులు గత 10 సంవత్సరాల నుండి ఉపాధి అవకాశాలు లేక దుర్భరమైన జీవితం సాగిస్తున్నారని, వారి సమస్యల పరిష్కారంకై కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, వారికై ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నదేనని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు గురువారం పాల్వంచ మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, ఎన్నికల ప్రచారం గావించారు. మండలంలోని జగన్నాధపురం, నగరం కాలనీ, రంగాపురం ప్రాంతాల్లో మల్లన్నకు ఓటు వేయాలని కొత్వాల అభ్యర్ధించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాడేతత్వం మల్లన్నదని, ఆయనను శాసనమండలికి పంపితే సమస్యలు పరిష్కారమవుతాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సీనియర్ అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ అనిత, మాజీ జడ్పీటీసీ మాలోత్ నందా నాయక్, కాంగ్రెస్ నాయకులు బాదర్ల జోషి, పెండి రామిరెడ్డి, ధర్మసోత్ రామదాసు (సిపిఐ), ధర్మసోత్ రాములు, ధర్మసోత్ సేవ్యా, కుమార్, నరేష్, దంతోజు కామాచారి, తౌడోజు బ్రహ్మాచారి, రిటైర్డ్ టీచర్ ఖాన్ సర్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి ...

● జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్



ఖమ్మం /తల్లాడ మే 23( అక్షరంన్యూస్)

ధరణి ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ధరణి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఖమ్మం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల ధరణి పెండింగ్ దరఖాస్తుల సమీక్ష చేశారు. మండలాలకి సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ స్లాట్ ల గురించి తహశీల్దార్లను ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ చేపట్టిందని, ప్రతి దరఖాస్తు పరిష్కార దిశగా చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో టీఎం33, మ్యూటేషన్ తదితర అన్ని రకాల దరఖాస్తులను కలుపుకొని ధరణి లో 176 దరఖాస్తులు, 10 రిజిస్ట్రేషన్ స్లాట్ లు, ఖమ్మం అర్బన్ మండలంలో ధరణికి సంబంధించి 171, రిజిస్ట్రేషన్ స్లాట్ లు 10 పెండింగ్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో పరిష్కారానికి సిద్ధంగా ఉన్న 42, ఖమ్మం అర్బన్ మండలంలో 30 పిఓబీ దరఖాస్తుల ఫైళ్లను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం అతిముఖ్య%శీ%గా భావించి, నెలాఖరు లోగా పూర్తిచేయాలని కలెక్టర్ తహశీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల తహసీల్దార్లు పి. రాంప్రసాద్, సిహెచ్. స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మట్టి అక్రమ రవాణ వాహనాలు పట్టివేత



పెద్దపల్లి/ కమాన్పూర్/ మే23/ అక్షరం న్యూస్: కమాన్ పూర్ గ్రామ క్రాస్ రోడ్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మట్టిని తరలిస్తున్న 5 లారీలను గురువారం పట్టుకున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ సుదాటి కోటేశ్వరరావు తెలిపారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు కమాన్ పూర్ గ్రామ క్రాస్ రోడ్ వద్ద లారీలను అపి తనికీ చేయగా సంబందిత అనుమతి పత్రాలు ఏవి లేకపోవడంతో వాటిని ఆర్డిఒ హనుమా నాయక్ ఆదేశాల మేరకు సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు.

## బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షులుగా చెన్నం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శిగా యడారి శివరామకృష్ణ**



భద్రాద్రి జిల్లా/ బూర్గంపాడు /మే.23 అక్షరం న్యూస్‌బీ బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ సారపాక కార్యాలయంలో సమావేశం నిర్వహించి నూతన అధ్యక్షులను కార్యదర్శులను గౌరవ అధ్యక్షులు డి. రవికుమార్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెన్నం హనుమంతరావు (సూర్యోదయవార్త), ప్రధాన కార్యదర్శిగా యడారి శివరామకృష్ణ (తెలంగాణ వాణి) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో నిర్వహించాల్సిన పలు కార్యక్రమాలు, వార్తల సేకరణ తదితర అంశాలపై చర్చించిన అనంతరం మరికొంతమందిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సోము రాజేష్ రెడ్డి, రాజారెడ్డి, పసుపులేటి పులి రాజు, సాయి కౌశిక్, సందీప్, సుధీర్, జీవన్, రాజేష్, శివ, వెంకటేశ్వర్లు, పొగాకు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వేణుగోపాల్ రెడ్డి తల్లి మృతికి ఎంపీ నామ సంతాపం - నివాళి..



ఖమ్మం /తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు రెడ్డిపాలెం లో గురువారం మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తల్లి మోదుగుల ఆదిలక్ష్మీ దశ దిన కర్మ జరగగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి , ఘనంగా నివాలర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని దైవాన్ని ప్రార్థించారు నామ..

# ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం జాబ్ క్యాలెండర్ విడుదల

● కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు

● కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలను ప్రశ్నిస్తే మల్లన్న పై56 కేసులు

● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి....

● టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్ మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకటస్వామి..




భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ మే.23/ అక్షరం న్యూస్ బీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం జాబ్ క్యాలెండర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకట స్వామి పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి గ్రామపంచాయతీ లోని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా టిపిసిసి ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్, కో కన్వీనర్ కత్తి వెంకట స్వామి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలలో సిపిఐ సిపిఎం టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అలియాస్ (చింతపండు నవీన్) పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 హామీలలో 5 హామీలను ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్నామని, మిగిలిన రైతులకు రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు చెల్లిస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి నిరుద్యోగులకు, ఉద్యోగులకు చేసింది ఏమీ లేదన్నారు. గత పది సంవత్సరాల నుండి తీన్మార్ మల్లన్న కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలను ప్రశ్నిస్తూ ఉంటే తనపై 56 కేసులు పెట్టి జైలలో నిర్బంధించిన నిరంకుశ ప్రభుత్వమని, బిజెపి పార్టీ వైఖరి కూడా నిరుద్యోగుల, ఉద్యోగుల కష్టాలను పట్టించుకోలేదని, ఇప్పుడు ఓట్లు అడగడానికి రెండు పార్టీలు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్ల అడగడానికి సిద్ధమయ్యారని. మూడు జిల్లాల పట్టభద్రులు ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుస్థిరమైన ప్రజా పాలన కొనసాగిస్తుందని , ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మొదటి ప్రాధాన్యత ఓటు ద్వారా అత్యధిక మెజారిటీతో విజయాన్ని అందించాలని పట్టభద్రులను అభ్యర్థించారు..ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాష, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోటదేవి ప్రసన్న, ఐఎన్టీయూసీ నాయకుడు డాక్టర్ శంకర్ నాయక్, టీజేఎస్ శివప్రసాద్, కోనేరు సత్యనారాయణ, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మసూద్, భూక్య రమేష్, సలిగంటి శ్రీనివాస్, సుందర్లాల్ కోరి,పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.






## జారిపోతున్న రోడ్డు..

● ప్రాణాలు పోతున్నపట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు...

● గాయాలు పాలై హాస్పిటల్ కి పరిమితం అవుతున్న వాహనదారులు...

● మిట్టపల్లి, రంగం బంజరు వరకు రోడ్డు పరిస్థితి ప్రమాదకరం



ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

నిత్యం ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడుతున్న పరిస్థితి ప్రతిరోజు చూస్తున్నాం... జారిపోతున్న రోడ్డు..నిత్యం ఎన్నో పనులతో రాకపోకలు సాగిస్తూ వాహనదారులు వెళుతుంటారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని పాతమిటపల్లి నుండి రంగంబంజర వరకు రహదారి జారిపోయే విధంగా రోడ్డు తయారై నిత్యం ప్రమాదాలను బారిన పడి క్షతగాత్రులు వారి సంఖ్య పెరిగిపోతుంది. ప్రాణాలు పోతున్న నిత్యం పేపర్లలో చానల్లో చూస్తున్న అధికారులు ఇంత మటుకు స్పందించకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్పందించి: రహదారికి మరమ్మత్తులు చేసి ప్రమాదాల బారి నుండి వాహనదారులను కాపాడాలని స్థానిక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం









● త్వరితగతిన పూర్తి చేయాలి...

● జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం /తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్ ని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. మిల్లు సామర్థ్యం, రోజుకు ఎంత మేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నవి, హమాలీలు ఎంత మంది వుంది అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో సిఎంఆర్ క్రింద 112 ఏసికే ల రైస్ ఇవ్వాలివుండగా, ఇప్పటికి 22 ఏసికే లు అందించారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించాలని, రోజుకు 6 ఎసికే లు అందించాలని కలెక్టర్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రైవేటు మార్కెట్ కి ఒక్క క్వింటా ఇవ్వకూడదని ఆయన అన్నారు. సామర్థ్యం మేర పూర్తిగా మిల్లు నడిపంచాలని, సరిపోను హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ అందించకుంటే నిబంధనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి తహసీల్దార్ గౌరీశంకర్, రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ సంతోష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు, పురుగుల మందులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి...





**వ్యవసాయ శాఖ ఏఈఓ నాగుల మేరా**

ఖమ్మం/ తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

నకిలీ విత్తనాలు పురుగుల మందులు పట్ల అప్రమత్తంగా ఉండాలని బిల్లుపాడు ఏఈఓ

ఎస్ కే నాగుల మేరా రైతులకు అవగాహన కల్పించారు. గురువారం బిల్లుపాడు గ్రామంలోని రైతులను కలిసి వారికి విత్తనాలు ఎరువులు పురుగుల మందుల కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుండడంతో రైతులు నకిలీ విత్తనాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు కొనేటప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ పొందిన షాపుల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. షాప్ లో విత్తనాలు కొనేటప్పుడు విత్తనంతో పాటు బిల్ రశీదు కూడా తప్పకుండా రైతులు తీసుకోవాలని, నమూనా విత్తన బిల్లు రసీదును చూపించి ఆ బిల్లులో ఏమేమి ఉండాలో రైతులకు వివరించారు. ఆ రశీదులో రైతు సంతకంతో పాటు విత్తన దుకాణదారు (డీలర్) సంతకం కూడా ఉండాలని, ఆ బిల్లులో లైసెన్స్ నెంబర్, ఆ విత్తనాలు కంపెనీ పేరు, లాట్ నెంబర్ ఎక్స్పైరీ తేదీ తదితర వివరాలు ఉండాలని అవన్నీ ఉన్నాయా లేదో రైతులు చూసుకోవాలని సూచించారు. బిల్లు రసీదును, విత్తన సచ్చులను పంట కాలం అయిపోయేంత వరకు రైతులు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలియజేశారు. వీలైనంతవరకు మన రాష్ట్రానికి సంబంధించిన విత్తన షాపులలోనే కొనుగోలు చేయడం మంచిదాన్ని సూచించారు. అలాగే కంపెనీ పేరు లేకుండా లూజ్ విత్తనాలను, గుడ్డ సంచల లో ఊర్లోకి తీసుకువచ్చి బిల్లు లేకుండా అమ్మే వారి దగ్గర విత్తనాలు కొనకూడదని అలా ఎవరైనా అమ్మితే వారి వివరాలను తెలియజేయాలని కోరారు. నకిలీ విత్తనాల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. నకిలీ విత్తనాలు ఎవరన్నా విక్రయిస్తే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు జక్కంపూడి రమేష్, ఎనిక అంతరములు, పులబాల వీరభద్రరావు, జె.శ్రీనివాసరావు, వేముల నరసింహారావు, తదితర రైతులు పాల్గొన్నారు

## మాజీ ఎంపీ వేణుగోపాల్ రెడ్డి తల్లి మృతికి ఎంపీ నామ సంతాపం - నివాళి..



ఖమ్మం /తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు రెడ్డిపాలెం లో గురువారం మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి తల్లి మోదుగుల ఆదిలక్ష్మీ దశ దిన కర్మ జరగగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమంలో పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి , ఘనంగా నివాలర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, దైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని దైవాన్ని ప్రార్ధించారు నామ..

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి..

కార్యాలయాన్ని ప్రారంభించిన ఐజయు నేత రామ్ నారాయణ..

సభల నిర్వహణ గొప్పగా ఉండాలని పిలుపు...

ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)

టి యు డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర

మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

కే .రామనారాయణ పిలుపునిచ్చారు.గురువారం ఖమ్మం లో మహాసభలకు సంబంధించిన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. జర్నలిస్టుల

హక్కుల కోసం పోరాడే ఏకైక సంఘం టి యు డబ్ల్యూ జే ఐ జేయు అని ఆయన పేర్కొన్నారు. గొప్ప పోరాట చారిత్రక నేపథ్యం కలిగిన ఐజేయు రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జూన్ 19, 20 తేదీల్లో జరుగుతున్నాయని, ఆ సభలను కని విని ఎరుగని రీతిలో గొప్పగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అట్టహాసంగా జరిగే

ఈ మహాసభలకు ఐజ యు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాసరెడ్డి తో పాటు రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన , కార్యదర్శి నగునూరి శేఖర్ , విరాహత్ అలీ, రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమంది సంఘ నాయకులు హాజరవుతారని అన్నారు. ఖమ్మంలో జరిగే ఈ మహాసభల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి . రాష్ట్ర వ్యవసాయ గిడ్డంగులు సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ను మహాసభలకు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు . అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ప్రధాన



ప్రతిపక్ష పార్టీ నేత తో పాటుగా విపక్ష పార్టీల నేతలు, పలువురు ప్రజాప్రతినిధుల ను ఈ మహాసభలకు ఆహ్వానించునున్నట్లు రామ్ నారాయణ పేర్కొన్నారు. , రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 300 మందికి పైగా ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారు అన్నారు . మహాసభలకు ఖమ్మం జిల్లా ఆతిథ్యం ఇస్తున్నందున నిర్వహణ గొప్పగా ఉండాలని, ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా ఘనంగా ఏర్పాట్లు జరగాలని ఆయన సంఘ నాయకులకు, సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జే ఐ జేయు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఖదీర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు, కనకం సైదులు, జిల్లా నాయకులు నలజాల వెంకటరావు, నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె మొహిద్దిన్, నాయకులు కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తాత్కాలిక పనులు చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

- అన్ని హంగులతో నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ఏర్పాట్లు చేయాలి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ మే.23 /అక్షరం న్యూస్‌బీ సుజాతనగర్ మండలం వేపలగడ్డ ఎంపీపీఎస్ పాఠశాలలో జరుగుతున్నటువంటి అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో చేసిన పనులను పరిశీలించారు. ఎలక్ట్రికల్ పనులు, విద్యుత్ తీగలు బయటకు వేలాడటం గమనించి, పనులు తాత్కాలికంగా చేయటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరిగి మళ్లీ పాఠశాల తనిఖీకి వస్తానని, పనులు అన్ని నాణ్యత పాటిస్తూ శాశ్వత ప్రతిపదికపైన పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు మరియు లైట్లు అన్ని సౌకర్యాలు నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. విద్యార్థులు తిరిగి పాఠశాలల ప్రారంభనాటికి అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. అన్ని హంగులతో నూతన విద్యా సంవత్సరం ఆరంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, తాసిల్దార్ శిరీష, కొత్తగూడెం తహసిల్దార్ పుల్లయ్య, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వర్షాల దృశ్యా ధాన్యం కొనుగోలు ప్రక్రినును త్వరితగతిన పూర్తిచేయాలి

**సుజాతనగర్ లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్నీ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల**



భద్రాద్రి జిల్లా/ సుజాతనగర్/ మే.23/ అక్షరం న్యూస్‌బీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదేశించారు. గురువారం సుజాతనగర్ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని పరిశీలించి తేమ శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించి, తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చినటువంటి ధాన్యం యొక్క నిర్ణీత తేమశాతం (17శాతం ) వచ్చేవరకు ఆరబెట్టుకోవాలని రైతులకు సూచనలను ఇచ్చారు. కొనుగోలు కేంద్రంలో గల ధాన్యాన్ని అకాల వర్షాలకి తడవకుండా టార్పానులతో కప్పి ఉంచాలని మరియు కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో సంబందిత మిల్లులకు తరలించాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్షాలు పడే అవకాశం అధికంగా ఉన్నందువలన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే ట్యాగింగ్ చేసిన రైస్ మిల్లుకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల కార్పొరేషన్ త్రినాధ్ బాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి , జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మరియు జిల్లా సహకార అధికారి ఖుర్షీద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మోసకారి కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి



జనగామ జిల్లా /రఘునాధపల్లి,/( అక్షరం న్యూస్ ) మే 23

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సంకెరవిశంకర్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మం.2డల బీఆర్ఎస్ అధ్యక్షుడు వారాల రమేష్ అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్యేలు రవిశంకర్, తాటికొండ రాజయ్య హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ను చిత్తుగా ఓడించాలని, బీఆర్ఎస్కు ద్రోహం చేసిన కడియం శ్రీహరికి కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. పార్లమె%శీ%టు, ఎమ్మెల్సీ ఎన్నికలలో బీర్ఎస్కు పూర్వ వైభవం రావడం ఖాయమని, కాంగ్రెస్ మోసాలను ప్రజలు ఇప్పుడిప్పుడే గుర్తుకొస్తున్నాయి అన్నారు, కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వై, కుమార్ గౌడ్, వారాల రమేష్, కొడి దేటి శంకర్, వీరస్వామి, ముప్పిడి శ్రీనివాస్, గూడ కిరణ్ కుమార్, కావటి యాదగిరి, మహమ్మద్ గౌస్, జోగు శ్రీకాంత్, కావటి రాజయ్య,మడ్లపల్లి సునీత, తిప్పారపు రమ్య, మమత, శివరాత్రి రాజు, ఎడ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విత్తన మేళా

హైదరాబాద్,మే23అక్షరం న్యూస్

వానాకాలం సీజన్ సందర్భంగా రైతులను నకిలీ విత్తనాలపై అప్రమత్తం చేసి, మేలైన వంగడాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్ణయించింది. ఇందుకోసం ఈ నెల 24న రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో, జగిత్యాల, పాలెం, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, 16 కృషి విజ్ఞాన కేంద్రా(కేవీకే)ల్లో విత్తన మేళాలను నిర్వహించనుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో మేళా శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. వ్యవసాయ పరిశోధనా మండలి సంస్థలు ఐఐఎంఆర్, ఐఐఓఆర్, ఐఐఆర్ఆర్‌లతోపాటు వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య శాఖలు ఇందులో పాల్గొననున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగే విత్తనమేళాల్లో 16 పంటల్లో 67 రకాలకు సంబంధించి దాదాపు 12 వేల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచనున్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతపై రైతుల సందేహాలు తీర్చటానికి ఆయా పంటల ప్రధాన శాస్త్రవేత్తలతో చర్చాగోష్ఠి ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించిన ప్రదర్శన సైతం నిర్వహిస్తున్నామని వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకుడు రఘురామిరెడ్డి తెలిపారు.

## బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి దారుణహత్య

### కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

వనపర్తి,మే23అక్షరం న్యూస్

వనపర్తి జిల్లాలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి (45) దారుణహత్యకు గురయ్యారు. కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తల నరికి చంపేశారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి (45) కుటుంబాన్ని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తన అనుచరుడు బొడ్డు శ్రీధర్ రెడ్డి భౌతికకాయాన్ని చూసి హర్షవర్ధన్ రెడ్డి కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయ కక్ష్యతోనే శ్రీధర్‌రెడ్డిని హత్య చేశారని ఆయన ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల బీఆర్ఎస్ మద్దతుదారులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని హర్షవర్ధన్‌రెడ్డి చెప్పారు. దీనిపై డీజీపీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కాగా కొల్లాపూర్ నియోజకవర్గం చిన్నంబావి మండలం లక్ష్మీపల్లిలో గత అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రిపూట ఆరుబయట నిద్రిస్తున్న ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు గొడ్డలితో తలనరికి చంపేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఉదయం కొల్లాపూర్‌కు బయలుదేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్ రెడ్డి హత్యకు గురైన నేపథ్యంలో వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులను కేటీఆర్ పరామర్శించనున్నారు. కేటీఆర్

వెంట శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గువ్వల బాలరాజు, మన్నె క్రిశాంక్, పలువురు నేతలు ఉన్నారు.

## జిల్లాలో బోల్తాపడ్డ బస్సు: ఇద్దరు చిన్నారుల మృతి

హైదరాబాద్,మే23అక్షరం న్యూస్

: కర్నూలు జిల్లా కోడుమూరు సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి 40 మందికిపైగా ప్రయాణికులతో ఆదోనికి వెళ్తున్న బస్సు గత అర్ధరాత్రి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన లక్ష్మి (13), గోవర్ధని (8) అనే ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులు కోడుమూరు, కర్నూలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బస్సు డ్రైవర్ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేసే క్రమంలో వేగంగా నడపడంతో కోడుమూరు-ప్యాలకుర్తి మధ్య ప్రమాదం జరిగింది.

## ప్రధాని మోడీ ప్రచారాలపై ఇసి మౌనం

### రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

### సిపిఐ నేత నారాయణ విమర్శలు

హైదరాబాద్,మే23అక్షరం న్యూస్

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ.. ఎన్నికల కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సిపిఐ నేత నారాయణ ప్రశ్నించారు. మోదీకి అనుకూలంగా ఎన్నికల ప్రణాళికలను సిద్ధం చేశారని నారాయణ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీపై సంచలన సీఐపీ నేత నారాయణ ఆరోపణలు చేశారు. పొలిటికల్ ప్రచారంపై ఎన్నికల కమిషన్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న మోదీ.. బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో రాజాసింగ్ ఉత్తరప్రదేశ్ నుంచి బుల్డోజర్లు వస్తాయని అన్నారని.. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాంటి భాషనే మాట్లాడుతున్నారని విమర్శించారు నారాయణ. రాజ్యాంగాన్ని కూల్చడానికి బుల్డోజర్లతో నరేంద్ర మోడీ దాడి చేస్తున్నారంటూ తీవ్రపదజాలంతో విరుచుకుపడ్డారు.ఢిల్లీలో కేజీవ్రాల్‌ను చూసి మోదీ భయపడుతున్నారని.. అందుకే ఆయన్ను జైల్లో వేయించారని సీపీఐ నేత ఆరోపించారు. కక్షపూరితంగా, అప్రజాస్వామికంగా ప్రతిపక్ష నాయకులను టా÷-గ్గ÷ట్ చేస్తున్నారని దుయ్యబట్టారు. భయంతోనే ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిస్తున్నారని నారాయణ ఆరోపించారు. బీజేపీకి 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారని.. ఆ పార్టీకి 400 సీట్లు ఎక్కడి నుంచి వస్తాయని నారాయణ ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్లే బీజేపీ బలపడుతుందన్నారు. మోదీకి అనుకూలంగా ఉండే టీవీలోనే ఈసారి బీజేపీ 320 స్థానాలకు పైగా గెలుస్తారని చెబుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం పోవాలని దేశ వ్యాప్తంగా ప్రజల బలంగా కోరుకుంటు న్నట్లు నారాయణ చెప్పారు. దేశంలో అవినీతి లేదని ప్రధాని మోదీ చెబుతున్నారని.. కానీ, అన్నింట్లో అవినీతి రాజ్యమేలుతోందని నారాయణ ఆరోపించారు. గుజరాత్‌లో నరేంద్ర మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదానీ ఒక గంజాయి స్మగ్లర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు నారాయణ. అదాని లాంటి వాళ్లకు కృత్రిమ లాభాలు సృష్టిస్తున్నారని అన్నారు. నేర సామ్రాజ్యానికి ప్రధాని మోదీ వెన్నుదన్నుగా

ఉన్నారంటూ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారులను మార్చారు గానీ.. కిందిస్థాయిలో మొత్తం వైసీపీ సామ్రాజ్యమే ఉందని సీపీఐ నాయకుడు నారాయణ వ్యాఖ్యానించారు. ఎన్నికల తరువాత గొడవలు జరుగుతుంటే.. ముఖ్య నాయకులు విదేశాలకు వెళ్లిపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వీరి ప్రవర్తన పూర్తిగా బాధ్యతారహితంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలు అన్నీ తారుమారుగా ఉంటాయని.. ముఖ్యమంత్రి ఎవరు కావాలనేది మోడీ డిసైడ్

## బుద్ధుని సందేశం ఎప్పటికీ అవసరం

### బుద్ధపూర్ణిమ సందర్భంగా సిఎం రేవంత్ సందేశం

హైదరాబాద్,మే23(జ

తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్దాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు.

ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయని అన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది... అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## బిజెపి ఎంపి జయంత్ సిన్హాకు నోటీసులు

### ఎన్నికల ప్రచారంలో పాల్గొనకపోవడంపై ఆక్షేపణ

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదంటూ పార్టీ ఇచ్చిన షోక్ నోటీసుపై బీజేపీ సీనియర్ నేత, హజారీబాగ్ ఎంపీ జయంత్ సిన్హా స్పందించారు. షోకాజ్ నోటీసు చూసి ఆశ్చర్యపోయానన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయలేదని, ఎన్నికల ప్రచారంలో ఎందుకు పాల్గొనలేదో వివరణ అడుగుతూ బీజేపీ జార్ఖండ్ ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాహు షోకాజ్ నోటీసు జారీ చేశారన్నారు. వ్యక్తిగత కారణాత రీత్యా తాను విదేశాల్లో ఉండటంతో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉపయోగించుకున్నట్లు ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు. షోకాజ్ నోటీసుపై రెండు పేజీల వివరణతో కూడిన లేఖను జయంత్ సిన్హా అందజేశారు. షోకాజ్ నోటీసు చూడగానే తాను షాకయ్యానని.. ఆ లేఖ మీడియాలో ప్రత్యక్షమవ్వడంతో మరింత ఆశ్చర్యానికి గురయ్యానని సిన్హా తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేయబోనని తాను ఈ ఏడాది మార్చి2న ప్రకటించిన విషయాన్ని లేఖలో పొందుపర్చారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో మాట్లాడిన తర్వాత ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. హజారీబాగ్ అభ్యర్థిగా పార్టీ మనీష్ జైస్వాల్‌ను ప్రకటించిందని, మార్చి8న ఆయనకు తాను అభినందనలు తెలిపడం ద్వారా ఆయన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపానన్నారు. తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పార్టీ భావించి ఉంటే తనను సంప్రదించి ఉండేవారని.. జార్ఖండ్‌కు చెందిన పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే లేదా పార్టీ ముఖ్య నాయకులు ఎవరూ తనను సంప్రదించలేదని సిన్హా లఏఖలో తెలిపారు. పార్టీ బహిరంగ సభలు లేదా సంస్థాగత సమావేశాలకు తనను పిలవలేదన్నారు. లోక్‌సభ స్పీకర్‌కు సమాచారం ఇచ్చిన తర్వాత వ్యక్తిగత పనుల కారణంగా మే10వ తేదీన విదేశాలకు వెళ్లానని జయంత్ సిన్హా స్పష్టం చేశారు. పార్టీ తనను ఎలాంటి కార్యక్రమాలకు పిలవకపోవడంతో తన అవసరం లేదనిపించిందన్నారు. విదేశాలకు వెళ్లే ముందు తాను పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. తాను ఓటు వేయలేదని ఆరోపించడం సరికాదన్నారు. పార్టీలో తన బాధ్యతలను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వర్తించానని.. అలాగే తన పనితీరుకు ఎన్నోసార్లు ప్రశంసలు లభించిన విషయాన్ని లేఖలో సిన్హా గుర్తుచేశారు. తనకు పార్టీ అందించిన షోకాజ్ నోటీసుపై మీడియాలో ప్రచారం కావడం నిరాశపర్చిందన్నారు. ఈ లేఖను బహిరంగ పర్చడం తన దృష్టిలో సరికాదన్నారు. ఇటువంటి వైఖరి అంకితభావంతో పనిచేసే పార్టీ కార్యకర్తలను నిరాశపరచడమే అవుతుందన్నారు. పార్టీ కోసం విధేయతతో పనిచేసే తనను కావాలని టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని సిన్హా తన వివరణలో పేర్కొన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్‌కౌంటర్..ఇద్దరు మావోల హతం

రాయ్‌పూర్,మే23(అక్షరం న్యూస్

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇప్పటి వరకు ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు అధికారిక సమాచారం అందుతోంది. మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అబూజ్‌మడ్ రెక్వాయా అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. 800 మంది పోలీస్ బలగాలతో ఈ భారీ ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులను పట్టుకునేందుకు భద్రతా దళాల సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా చేపట్టిన కగార్ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇదిలాఉంటే.. నక్సలైట్లను జనజీవన స్రవంతిలో కలిపేందుకు ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం, హోంమంత్రి విజయ శర్మ నూతన ప్రయత్నం చేస్తున్నారు. గురువారం ఉదయం విజయ శర్మ నక్సలైట్లకు బహిరంగ పిలుపునిస్తూ లేఖ రాశారు. నక్సల్ పునరావాస విధానంలో మార్పు కోసం నక్సలైట్‌ల నుండి ప్రభుత్వం సూచనలు కోరింది. ప్రభుత్వం ముందు లొంగిపోయే నక్సలైట్లు తమ వివరాలు తెలిపేందుకు డిప్యూటీ సీఎం విజయ్ శర్మ ఈమెయిల్ ఐడీ, గూగుల్ ఫామ్‌ను విడుదల చేశారు. నక్సల్స్ నుంచి సూచనలు కోరుతూ ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తులను స్వీకరిస్తోంది. మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహించేలా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చెబుతోంది.

## ఎపిలో ఎన్‌డిఎ కూటమిదే అధికారం

### చంద్రబాబు సిఎంగా ప్రమాణం చేస్తారు

### నర్సాపురం ఎంపి రఘురామ ధీమా

భీమవరం,మే23(అక్షరం న్యూస్

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు పూర్తి కాగా, అందరూ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పలు సర్వేలు అనేక రకాల రిపోర్టులను వెల్లడించాయి. కానీ ప్రజలు మాత్రం ఎవరికీ పట్టం కట్టారో తెలియాలంటే మాత్రం జూన్ 4 వరకు ఆగాల్సిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వచ్చేది మాత్రం తప్పకుండా టీడీపీ కూటమి అని నర్సాపురం ఎంపీ రఘు రామకృష్ణం రాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మరికొన్ని రోజుల్లో రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అమరావతిలో తప్పకుండా ప్రమాణస్వీకారం చేస్తారని రఘురామ అభిప్రాయం వ్యక్తం చేశారు. టీడీపీ కూటమికి 125 సీట్లు తగ్గకుండా వస్తాయని రఘు రామకృష్ణంరాజు అన్నారు. అదే

సమయంలో విశాఖపట్నంలో జగన్, కేఏ పాల్ పిచ్చి ఆసుపత్రిలో ప్రమాణ స్వీకారం చేస్తారని రాజు ఎద్దేవా చేశారు. మరోవైపు వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రిగ్గింగ్ ఆపడానికి వెళ్లారని సాక్షిలో రాయడం విడ్డూరంగా ఉందన్నారు. రిగ్గింగ్ ఆపడానికి వెళ్లిన ఆయన పారిపోవాల్సిన పని ఏముందని ఈ సందర్భంగా రఘురామ ప్రశ్నించారు. వారి పార్టీలో ఉన్నవారు ఎన్ని తప్పులు చేసినా కూడా వారికి మాత్రం కనిపించడం లేదని దుయ్యబట్టారు.

## రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- చిన్నిచిన్న పొరపాట్లను పెద్దవిగా చూడరాదు
- 7,172 సెంటర్లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు సజావుగా జరుగుతున్నాయని పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. అయితే పెద్ద సంఖ్యలో కొనుగోళ్లు జరిగినప్పుడు చిన్న చిన్న లోపాలు జరగడం సహజమని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై చౌహాన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు దాదాపు పూర్తి కావొస్తోందన్నారు. ధాన్యం కొన్న తర్వాత రైతులకు డబ్బులు పడ్డాయా లేదా అనేది ప్రతీ సెంటర్ నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. 7,172 సెంటర్‌లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. తెలంగాణ బియ్యానికి మంచి బ్రాండ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. ధాన్యం తరుగు అనేది అవాస్తవం.. కొనుగోలు కేంద్రాల వద్ద క్లీనింగ్ మిషన్లు పెట్టాము. క్లీనింగ్ ఉన్న ధాన్యంలో ఒక్క కిలో కూడా కటింగ్ లేదు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే ధాన్యం క్లీన్‌గా ఉండాలని ఆదేశాలు ఉన్నాయి. ధాన్యంలో మట్టి, చిన్న రాళ్ళు, డస్ట్ ఉంటే సమస్య వస్తుంది. బకాయిలు ఉన్న మిల్లర్లకు ధాన్యం ఇవ్వలేదు. కొంతమంది మిల్లర్ల వద్ద కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉన్నాయి. అందుకే వాళ్లకు ధాన్యం ఇవ్వలేదు. నీతినిజాయితీగా పని చేస్తున్నాం. మిల్లర్ల వద్ద డబ్బులు అధికారులు డబ్బులు తీసుకున్నారని ఆరోపణలు చేయడం సరికాదు. ఆధారాలుంటే నిరూపించాలన్నారు. మాపై అసత్య ఆరోపణలు చేయడం వల్ల మాకే కాదు రైతులకు కూడా ఇబ్బంది అవుతుంది. ఆధారాలు లేని అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని చౌహాన్ హెచ్చరించారు.

## బగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- 25న తుఫానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, శనివారం నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం

వాతావరశాఖ తెలిపింది. ఈ నెల 25న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలు ఉన్నాయని.. 26 నాటికి పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాను చేరుతుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు విస్తరించాయి.ఈ క్రమంలో తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఇక శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

## శ్రీధర్ రెడ్డి ముమ్మాటికీ రాజకీయ హత్యే

- మండిపడ్డ మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు అండతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని.. బిఆర్ఎస్ నేత, నాగర్‌కర్నూలు ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మెచ్చరించారు. దాడులకు బెదిరేది లేదని.. మాఫియాలను రాజ్యాంగబద్ధంగా కుప్పకూల్చే దాకా నిద్రపోనివ్వం ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. వనపర్తి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి గురువారం హత్యకు గురయ్యారు. హత్యాకాండపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మండిపడ్డారు. సీఎం, మంత్రి అండతో బీఆర్ఎస్ నాయకులపై పట్టపగలే దాడులు జరుగుతున్నాయని.. ప్రాణాలకు పెను ప్రమాదం పొంచి ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన పది రోజుల్లోనే శ్రీధర్ రెడ్డి హత్యకు గురయ్యారని ఆయన అన్నారు. ఇది ముమ్మాటికి రాజకీయ హత్యేనని.. తెలంగాణలో ప్రతిపక్షమే ఉండకూడదని పక్కా ప్లాన్ ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం హత్యల సంస్కృతికి తెరలేపిందని మండిపడ్డారు. ఇది ప్రజా పాలన కాదని.. ప్రతీకార పాలన అంటూ మండిపడ్డారు. మంత్రి అండదండలతో యథేచ్ఛగా జరుగుతున్న దాడుల్లో అధికార పార్టీ నిందితులను వెంటనే అరెస్ట్ చేసి వారిని పీడీ యాక్ట్ లాంటి చట్టాలను ప్రయోగించి జైల్లో పెట్టకపోవడంతోనే ఇలాంటి వరుస హత్యలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిందితులతో కుమ్మక్కైతున్న కొందరు స్థానిక పోలీసు అధికారులను, ఎంతటి వారైనా సరే, వారిపై డిపా÷-టం÷-మెంటల్ ఎంక్వైరీ చేసి తప్పకుండా శిక్షించడంతో పాటు బదిలీ చేయాలన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రి వర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని.. కొల్లాపూర్, నాగర్ కర్నూల్ , అచ్చంపేట నియోజవర్గాల్లోని సమస్యాత్మక గ్రామాల్లో వెంటనే కేంద్ర బలగాలు, స్పెషల్ పోలీసు బలగాలతో పికెట్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాణాలకు ముప్పున్న బీఆర్ఎస్, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులకు వెంటనే రక్షణ కల్పించాలన్నారు.

రాష్ట్రంలో అడుగంటిన శాంతిభద్రతలకు నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## పిన్నెల్లి లొగిపోతాడంటూ ప్రచారం

### నరసరావు పేట కోర్టు వద్ద భారీగా పోలీస్ పహారా

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

పల్నాడు జిల్లా మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి బాగోతం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పిన్నెల్లి నరసరావుపేట కోర్టు ఆవరణలో లొంగిపోతారని తెలుస్తోంది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున మోహరించి పహారా కాస్తున్నారు. అయితే ఇది కేవలం అనుమానమేనని పోలీసులు వెల్లడించారు. మరోవైపు నరసరావుపేటకు సిట్ అధికారులు మరోసారి చేరుకున్నారు. టూ టౌన్ పట్టణ పీఎస్ పరిధిలో హింసాత్మక ఘటనలపై విచారణ చేస్తున్నట్లు తెలిపారు.ఇక రెంటచింతల మండలం పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసులో పిన్నెల్లి ఏ1 నిందితుడుగా ఉండగా, ఆయన కోసం ఇప్పటికే పోలీసులు 8 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన గాలిస్తున్నాయి. అయితే నిన్న తెలంగాణ సంగారెడ్డి పరిధిలో పిన్నెల్లి పోలీసుల నుంచి తప్పించుకున్నారు. ఆ క్రమంలో అతని కారును గుర్తించిన పోలీసులు గన్ మెన్, డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంతేకాదు పిన్నెల్లి విదేశాలకు పారిపోకుండా ఇప్పటికే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారు.

## హార్దిక్, నటాషాల మధ్య విభేదాలు!



హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

హార్దిక్ పాండ్యా సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణ ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఇక హార్దిక్ పాండ్యా క్రికెట్ కెరీర్‌లో ఇది చెత్త కాలమని కూడా చెప్పవచ్చు. ముంబై ఇండియన్స్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి హార్దిక్ పాండ్యా ఏదో ఒక కారణంతో వార్తల్లో నిలుస్తున్నాడు. ఐపీఎల్‌లో అతను మంచి ప్రదర్శన చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. ఐదుసార్లు టైటిల్ నెగ్గిన ముంబై ఇండియన్స్ జట్టు లీగ్ రౌండ్ లోనే ముగించాల్సి వచ్చింది. ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లో హార్దిక్ పాండ్యాకు వైస్ కెప్టెన్సీ దక్కింది. అతని నుంచి మంచి ఇన్నింగ్స్‌ను ఆశిస్తున్నాను. ఇవన్నీ ఇలా ఉండగా ఇప్పుడు హార్దిక్ పాండ్యా వ్యక్తిగత జీవితంలోను సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. భార్య నటాషా స్టాంకోవిచ్ తో హార్దిక్ కు విభేదాలు తలెత్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ విడిపోయారని నెట్టింట ఊహాగానాలు వినిపిస్తున్నాయి. క్రికెట్‌లో ఎక్కువగా మాట్లాడుకునే జంట హార్దిక్-నటాషా. ఈ జంట ప్రతి క్షణాన్ని సోషల్ మీడియాలో అప్‌డేట్ చేసుకోవడం అభిమానులు చూశారు. ఇద్దరూ 2020లో పెళ్లి చేసుకున్నారు. పిల్లలు కూడా ఉన్నారు. అయితే ఉన్నట్లుండి వీరి రిలేషన్ షిప్ పై ఒక్కసారిగా రూమర్స్ వస్తున్నాయి. ఐపీఎల్ 2024 సీజన్ మొత్తంలో నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యాకు ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ ఉన్నప్పటికీ, నటాషా మైదానంలో కనిపించలేదు. హార్దిక్ పాండ్యా బ్యాడ్ టైమ్‌లో ఉన్నప్పుడు, అతనికి సపోర్టు ఇవ్వడానికి నటాషా ఎందుకు మైదానంలోకి రావడం లేదనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ఇక మార్చి 4 నటాషా పుట్టినరోజు. అప్పుడు హార్దిక్ పాండ్యా సోషల్ మీడియాలోనూ తన భార్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదు. దీంతో ఈ బ్రేకప్ రూమర్స్ కు మరింత బలం చేకూరింది. మరోవైపు, నటాషా తన ఇన్‌స్టాగ్రామ్ బయో నుండి పాండ్యా అనే ఇంటిపేరును తొలగించింది. అలాగే గత కొన్ని రోజులుగా హార్దిక్‌తో ఉన్న ఫోటోలను అసలు షేర్ చేసుకోవడం లేదు. . దీంతో బ్రేకప్ రూమర్లు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. అయితే దీనిపై ఇద్దరూ అధికారికంగా ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.

## ఓటమితో కుంగిపోయిన ఆర్సీబీ ఆటగాళ్లు



హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ఛాలెంజ్ ముగిసింది. ఈ లీగ్‌లో వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌లోకి దూసుకెళ్లింది ఆర్సీబీ. దీంతో ఆ జట్టుపై భారీ అంచనాలు పెట్టుకున్నారు ఫ్యాన్స్. అయితే ఐపీఎల్ 17వ సీజన్‌లో కూడా కోహ్లీ టీమ్ కు నిరాశే ఎదురైంది. ఎలిమినేటర్ రౌండ్‌లో రాజస్థాన్ రాయల్స్ 4 వికెట్ల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఓడించింది. ఈ మ్యాచ్‌లో ఓటమి అభిమానులతో పాటు ఆటగాళ్లను కూడా బాధించింది. ఓటమి అనంతరం డ్రెస్సింగ్ రూమ్ నుంచి ఓ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన ప్రతి %=జదీ% అభిమాని కంటతడి పెట్టుకుంటారు. %=జదీ% ఫ్రాంచైజీ ఈ వీడియోని %శ% ఖాతాలో షేర్ చేసింది. మ్యాచ్ ఓడిన తర్వాత ఆటగాళ్ల మానసిక స్థితి ఈ వీడియోలో కనిపిస్తోంది. రాజస్థాన్ చేతిలో ఓటమి తర్వాత జట్టు మొత్తం నిరుత్సాహంగా మైదానాన్ని వీడింది. అయితే డ్రెస్సింగ్ రూమ్‌కి చేరుకోగానే వాతావరణం ఒక్కసారిగా విషాదంగా మారింది. మూడున్నర నిమిషాలఈ వీడియోలో అన్నీ రివీల్ అయ్యాయి. రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో డ్రెస్సింగ్ రూమ్‌లోకి రాగానే గట్టిగా డోర్ ను కొట్టేశాడు. ఇక కింగ్ కోహ్లీ నిరాశతో తన మొబైల్ ఫోన్ వైపు చూస్తూనే ఉన్నాడు. కనీసం తల కూడా పైకి ఎత్తలేకపోయాడు. ఆటగాళ్ళు ఒకరికొకరు దూరంగా నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఎవరూ ఎవరితోనూ మాట్లాడలేదు. మేనేజ్ మెంట్ సిబ్బంది కూడా నిరాశగా కనిపించారు. ఫాఫ్ డుప్లెసిస్ కూడా ఆవేదనతో జట్టులో ధైర్యాన్ని నింపే ప్రయత్నం చేశాడు. ఆ తర్వాత తమ జట్టను ప్రోత్సహించిన అభిమానులందరికీ కోహ్లీ ధన్యవాదాలు తెలిపాడు. దినేష్ కార్తీక్ కూడా తన మనసులోని భావాలను బయటపెట్టాడు. ఇక ఈ మ్యాచ్ విషయానికొస్తే.. టాస్ గెలిచిన రాజస్థాన్ ఆర్సీబీని బ్యాటింగ్ కు ఆహ్వానించింది. అయితే బెంగళూరు టీమ్ ధాటిగా ఆడలేకపోయింది. కీలక సమయాల్లో ఆటగాళ్లు వికెట్లు కోల్పోయారు. అలాగే రెండో ఇన్నింగ్స్‌లో మంచు కురవడంతో బౌలర్లు విఫలమయ్యారు. బ్యాడ్ ఫీల్డింగ్ రాజస్థాన్‌పై ఒత్తిడి పెంచలేకపోయింది. అయినా ఆర్సీబీ 19వ ఓవర్ వరకు పోరాడింది.

## అంబటి రాయుడిపై ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఫైర్!

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడిపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీ 4 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి ఇంటిదారి పట్టింది. అసలే తమ అభిమాన జట్టు ఓడిపోయిందనే బాధలో ఉన్న ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు రాయుడు మాటలు మరింత కోపాన్ని తెప్పించాయి. దాంతో సోషల్ మీడియా వేదికగా ఈ స్టార్ ఆటగాడిని ఆర్‌సీబీ ఫ్యాన్స్ ఏకీపారేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోల్ చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన కనబర్చిన ఆర్‌సీబీ.. అసాధారణ విజయంతో పాటు ప్లే ఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకుంది. వరుసగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించి అసాధ్యమనుకున్న ప్లే ఆఫ్స్ బెర్త్‌ను సుసాధ్యం చేసుకుంది. దాంతో ఆర్‌సీబీ ఆటగాళ్లతో పాటు అభిమానులు తెగ సంబరాలు చేసుకున్నారు. చెన్నై ఓడిపోయిందనే బాధ ఒకవైపు.. ఆర్‌సీబీ సంబరాలు మరోవైపు రాయుడికి ఆగ్రహాన్ని తెప్పించాయి. అప్పుడే ఆర్‌సీబీ విజయాన్ని రాయుడు ఎగతాళి చేస్తూ మాట్లాడాడు. అంతేకాకుండా ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడాలని కోరుకున్నాడు. తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించడంతో మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలను గెలవలేరని, కీలక మ్యాచ్‌ల్లో విజయం సాధించాలని ఎద్దేవా చేశాడు. 'సంబరాలు, దూకుడుతో ఐపీఎల్ ట్రోఫీలు గెలవలేరు. టైటిల్ సాధించాలంటే ప్లేఆఫ్స్‌లో బాగా ఆడాలి. కీలక మ్యాచ్‌లు గెలవాలి' అని రాయుడు అన్నాడు. ఈ వ్యాఖ్యలు ఆర్‌సీబీ అభిమానులు తీవ్రంగా బాధించాయి. రాయుడు అంతర్జాతీయ క్రికెటర్ ఎలా అయ్యాడో? అర్థం కావడం లేదని, అతను ఇంకా చిన్న పిల్లాడిలా ప్రవర్తిస్తున్నాడని మండిపడుతున్నారు. ప్లే ఆఫ్స్‌కు ఏ మాత్రం అవకాశం లేని ఓ జట్టు.. అసాధారణ ప్రదర్శనతో వరుస విజయాలు సాధించి ఫలితాన్ని రాబట్టినప్పుడు సంబరాలు చేసుకోవడంలో తప్పు ఏం ఉందని ప్రశ్నిస్తున్నారు. ఇక రాయుడు ఆర్‌సీబీ సంబరాలను అపార్థం చేసుకున్నాడని, సీఎస్‌కే కాకుండా ఆ పరిస్థితుల్లో మరే జట్టు ఉన్నా అలానే సంబరాలు చేసుకునేవారని స్పష్టం చేస్తున్నారు.

# ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సత్తా చాటడం కీలకం





హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

ఐపీఎల్ 2024 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగే క్వాలిఫయర్-2లో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టే ఆదివారం కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. దాంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. ఓవైపు కేకేఆర్‌తో క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలవ్వగా.. మరోవైపు రాజస్థాన్ రాయల్స్.. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఆర్‌సీబీని ఓడించి రెట్టించిన ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. అంతేకాకుండా స్పిన్‌కు అనుకూలంగా ఉండే చెపాక్ మైదానానికి తగ్గట్లుగా రాజస్థాన్ రాయల్స్‌లో అద్భుత స్పిన్నర్లు ఉన్నారు. లోకల్ భాయ్ అశ్విన్‌తో పాటు యుజ్వేంద్ర చాహల్‌ను ఎదుర్కోవడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు బిగ్ ఛాలెంజ్.ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలంటే సన్‌రైజర్స్ హైదరాబాద్ స్థాయికి మించిన ప్రదర్శన చేయాలి. ముఖ్యంగా ఆ జట్టు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ సత్తా చాటడం కీలకం. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లలో ఈ ఇద్దరే కీలక పాత్ర పోషించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో రికార్డ్ విజయాలు అందించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ట్రావిస్ హెడ్(533, అభిషేక్ శర్మలే(470) టాప్ స్కోరర్లుగా కొనసాగుతున్నారు. చాహల్, బౌల్ట్, అశ్విన్ వంటి ప్రమాదకర బౌలర్లను ఎదుర్కొని భారీ స్కోర్ చేయాలంటే ఈ ఓపెనింగ్ జోడీ రాణించాల్సిందే. ఈ ఇద్దరితో పాటు హెన్రీచ్ క్లాసెన్(413) సత్తా చాటితే సన్‌రైజర్స్‌కు తిరుగు ఉండదు. రాహుల్ త్రిపాఠి, నితీష్ కుమార్ రెడ్డిలు తమ జోరును కొనసాగించాల్సి ఉంది. నితీష్ కుమార్ రెడ్డి రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 76లి పరుగులతో సత్తా చాటాడు. మరోసారి అతను అదే తరహా ప్రదర్శన కొనసాగిస్తే సన్‌రైజర్స్ బ్యాటింగ్‌కు తిరుగుండదు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్‌లో ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ రాణిస్తున్నా ఇతర బౌలర్లను నుంచి సహకారం లభించడం లేదు. వానిందు హసరంగా స్థానంలో జట్టులోకి వచ్చిన విజయకాంత్ వియాస్కంత్ అంచనాలను అందుకోలేకపోతున్నాడు. అతని స్థానంలో గ్లేన్ ఫిలిప్స్‌ను తీసుకోవడం ఉత్తమం. సన్వీర్ సింగ్‌కు బదులు జయదేవ్ ఉనాద్కత్‌ను ఆడిస్తే బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్ బలం పెరుగుతోంది. పవర్ ప్లేలోనే రాజస్థాన్ రాయల్స్ డేంజరస్ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లను ఔట్ చేస్తే మ్యాచ్‌పై పట్టు చిక్కుతుంది. ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉన్న నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికలతో బరిలోకి దిగడం చాలా ముఖ్యం.

# దినేశ్ కార్తీక్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకం



హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) వెటరన్ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ తో బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌తో రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. ఈ సీజన్ ముందే తన నిర్ణయాన్ని వెల్లడించిన దినేశ్ కార్తీక్.. ఐపీఎల్‌లో ఆర్‌సీబీతో పాటు కేకేఆర్, ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్ జట్లకు ప్రాతినిథ్యం వహించాడు. మొత్తం 257 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన దినేశ్ కార్తీక్ 26.32 సగటు, 135 స్ట్రైక్‌రేటుతో 4,842 పరుగులు చేశాడు. ఇందులో 22 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆర్‌సీబీ తరఫున 162 స్ట్రైక్‌రేటుతో 937 పరుగులు చేశాడు. ఫినిషర్‌గా సత్తా చాటిన డీకే 82 ఫోర్లు, 53 సిక్సర్లు సాధించాడు. ఇక దినేశ్ కార్తీక్ జీవితం ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి దాయకం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దినేశ్ కార్తీక్ రీఎంట్రీ ఇచ్చినట్లు ప్రపంచంలో మరే క్రికెటర్ కూడా కమ్ బ్యాక్ ఇవ్వలేదు. ధోనీ రాకతో టీమిండియా అవకాశాలు సన్నగిల్లగా.. వ్యక్తిగత జీవితంలో కట్టుకున్న భార్య, ప్రాణ స్నేహితుడు దారుణంగా మోసం చేశారు. దాంతో అతను పిచ్చోడిలా మారిపోయాడు. అయితే దీపిక్ పల్లికల్ అందించిన ప్రేమ అతన్న బౌన్స్ బ్యాక్ అయ్యేలా చేసింది. దినేశ్ కార్తీక్ టీమిండియా సెకండ్ వికెట్ కీపర్‌గా తమిళనాడు కెప్టెన్‌గా అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న టైమ్‌లో అతని టీమ్‌మేట్ మురళీ విజయ్.. కార్తీక్ మొదటి భార్యతో ఎఫైర్ పెట్టుకున్నాడు. ఈ విషయం కార్తీక్‌కు తప్పా తమిళనాడు టీమ్ మొత్తానికి తెలుసు. ఒకరోజు అతని మొదటి భార్య ఈ విషయాన్ని కార్తీక్‌కు తెలియజేసింది. మురళీ విజయ్ కారణంగా గర్భం దాల్చినట్లు చెప్పి విడాకులు ఇవ్వాలని కోరింది. విడాకులు తీసుకున్న ఆమె మురళీ విజయ్‌తో సహజీవనం మొదలుపెట్టింది. ఆ టైమ్‌లో విజయ్.. సీఎస్‌కే, టీమిండియా ఓపెనర్‌గా రాణిస్తున్నాడు. ఈ ఊహించని పరిణామంతో దినేశ్ కార్తీక్ డిప్రెషన్‌కు లోనయ్యాడు. అతని ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. టీమిండియాలో చోటుతో పాటు తమిళనాడు కెప్టెన్సీ బాధ్యతలను కోల్పోయాడు. ఐపీఎల్‌లోనూ దారుణంగా విఫలమయ్యాడు. ఈ బాధలను భరించలేక ఆత్మహత్యాయత్నం చేశాడు. జిమ్‌కు వెళ్లడం మానేసాడు. ఈ విషయం తెలుసుకున్న దినేశ్ కార్తీక్ ట్రైనర్.. అతని ఇంటికెళ్లి వ్యక్తిగతంగా కలిసాడు. జీవితంపై ఆశలు పెంచి మళ్లీ ట్రైనింగ్ మొదలుపెట్టేలా చేసాడు. ట్రైనర్ సూచనలతో మళ్లీ జిమ్ చేయడం మొదలుపెట్టిన దినేశ్ కార్తీక్‌కు అక్కడే ట్రైనింగ్ తీసుకుంటున్న భారత స్క్వాష్ ప్లేయర్ దీపికా పల్లికల్ పరిచయమైంది. దినేశ్ కార్తీక్ కథను తెలుసుకొని పల్లికల్ చలించిపోయింది. ట్రైనర్‌తో కలిసి అతనికి కౌన్సిలింగ్ ఇవ్వడం మొదలుపెట్టింది. పల్లికల్ పరిచయం కార్తీక్ జీవితానికి ఊపిరి అయింది. దినేశ కార్తీక్‌ను దీపికా ఎంకరేజ్ చేయడంతో నెట్స్‌లో తీవ్రంగా శ్రమించిన అతను.. డొమెస్టిక్ మ్యాచ్‌ల్లో సత్తా చాటాడు. భారత జట్టుకు ఎంపికవ్వడంతో పాటు కేకేఆర్ కెప్టెన్సీ అందుకున్నాడు. దీపికా పల్లికల్‌ను పెళ్లి చేసుకున్న కొన్నాళ్లకు టీమిండియాలో అతని స్థానాన్ని రిషభ్ పంత్ భర్తీ చేసాడు. మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. 34 ఏళ్ల వయసులో అతని కెరీర్ చివరి దశకు చేరిందని భావించిన కార్తీక్.. కేకేఆర్ కెప్టెన్సీ వదిలేసాడు. రిటైర్మెంట్ ప్రకటించి కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడాలనుకున్నాడు. కానీ పల్లికల్ అప్పటికే గర్భవతి. మధ్యలో కామెంటేటర్‌గా అవతారమెత్తాడు. ఈ జంటకు కవల పిల్లలు జన్మించారు. దినేశ్ కార్తీక్‌కు సీఎస్‌కే సీఈవో కాశీ విశ్వనాథ్ నుంచి కాల్ వచ్చింది. ధోనీ వారసుడిగా తీసుకోవాలనుకుంటున్నామని ఆయన కార్తీక్‌కు తెలిపాడు. అయితే వేలంలో అనూహ్యంగా చెన్నైతో పోటీపడ్డ ఆర్‌సీబీ కార్తీక్‌ను సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో కార్తీక్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. ఫినిషర్‌గా కార్తీక్ 2.%శీ%ను తలపించాడు. ఈ ప్రదర్శనతో టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన టీ20 ప్రపంచకప్ 2022 ఆడాడు. గత సీజన్‌లో కార్తీక్ విఫలమైనా ఈ సీజన్‌లో సత్తా చాటాడు.



# బుజ్జితో ప్రయాణం ఎంతో ఆసక్తికరం

### అమితాబ్, కమల్ సర్‌లతో నటించడం అదృష్టం




హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

బుజ్జితో కలిసి భైరవ చేసిన ప్రయాణం ఎంతో ఆసక్తికరం. ఈ పాత్రలతో మూడేళ్ల ప్రయాణం చేశా' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దిశా పటానీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. జూన్ 27న సినిమాని విడుదల చేస్తున్నారు. పురాణాలతో ముడిపడిన సైన్స్ ఫిక్షన్ చిత్రమిది. ఇందులో భైరవ అనే పాత్రలో కనిపిస్తారు ప్రభాస్. బుజ్జి అనే పేరుతో కూడిన వాహనం కూడా కథలో కీలకం. బుజ్జి, భైరవ పాత్రల్ని పరిచయం చేస్తూ బుధవారం రాత్రి రామోజీ ఫిల్మ్‌సిటీలో ఓ వేడుకని నిర్వహించారు. బుజ్జి వాహనాన్ని నడుపుకుంటూ వేదిక మధ్యలోకి వచ్చి అభిమానుల్ని అలరించారు ప్రభాస్. ఇదే వేడుకలో 'బుజ్జి – భైరవ' టీజర్‌నీ ప్రదర్శించారు. 'ఇంక తిరిగి వెళ్లేదే లేదు...' అంటూ ప్రభాస్ చేసిన సందడి టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేడుకలో ప్రభాస్ మాట్లాడుతూ 'అమితాబ్... కమల్ హాసన్ నటనని చూసి భారతదేశం స్ఫూర్తి పొందింది. అలాంటి గొప్ప నటులతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. అమితాబ్ బచ్చన్‌లాంటి నటుడు మన దేశంలో ఉన్నందుకు గర్వపడుతున్నా. ఆయన స్ఫూర్తితోనే వచ్చాం మేమంతా. నా చిన్నప్పుడు కమల్‌హాసన్ సర్ నటించిన 'సాగరసంగమం' చూసి అలాంటి దుస్తులు కావాలని మా అమ్మని అడిగి తెప్పించుకున్నా. ఇందులో ఉన్న మరో అందమైన స్టార్ దీపికా పదుకొణె. ఆమెతో కలిసి పనిచేయడం మంచి అనుభవం. దిశా పటానీని హాట్ స్టార్ అంటుంటారు మా నిర్మాత స్వప్నదత్. నిర్మాత అశ్వనీదత్ ఈ వయసులోనూ శ్రమించే విధానం చూసి ఎంతో నేర్చుకోవాలనిపిస్తుంది. ఇంత ఖరీదైన సినిమా తీస్తూ కూడా, ఇంకా ఏం చేద్దాం అని అడుగుతుంటారు. ఇంత భారీ సినిమాలు తీస్తూ, ఇన్నేళ్లు పరిశ్రమలో ఉన్నది ఆయనొక్కరేనేమో. తన రెండో సినిమానే




ఎన్టీఆర్‌తో చేశారంటే ఆయన స్థాయి ఏమిటో అర్థమవుతుంది. అంతే ధైర్యం, తపనతో పనిచేస్తుంటారు ఆయన కుమార్తెలు స్వప్న, ప్రియాంక. వాళ్లకీ, బుజ్జిని పరిచయం చేస్తున్న దర్శకుడు నాగ్ అశ్విన్‌కి కృతజ్ఞతలు. ఈ సినిమా కోసం నేనూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నా అన్నారు. దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'పేరు చిన్నదే కానీ, సినిమాలో బుజ్జి మామూలుగా ఉండదు. సినిమా తీయడమే కష్టం, ఈ సినిమా కోసం ఇంజినీరింగ్ కూడా చేయాల్సి వచ్చింది. భవిష్యత్తు కారు నేపథ్యంలో సినిమా అన్నప్పుడు డిజైన్ గురించి తర్జన భర్జన పడ్డాం. మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాకు ట్వీట్ చేశాక, ఆయన తన బృందాన్ని మాకు పరిచయం చేశారు. వాళ్లంతా చాలా సహకారం అందించారన్నారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'ఇది విడుదల తర్వాత చాలా పెద్ద సినిమా అవుతుంది అన్నారు.

## దేవర ఫియర్ సాంగ్‌కు 50 మిలియన్లకుపైగా వ్యూస్




హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

జూనియర్ ఎన్టీఆర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ దేవర చిత్రానికి కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో వస్తోన్న ఈ మూవీ రెండు భాగాలుగా విడుదల కానుండగా.. దేవర పార్టు 1 అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా దేవర నుంచి ఇటీవలే ఫియర్ సాంగ్ ను

లాంఛ్ చేశారు. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట నెట్టింట గూస్‌బంప్స్ తెప్పిస్తోంది.ఫియర్ సాంగ్ యూట్యూబ్‌లో ఇప్పటిరకు 50 మిలియన్లకుపైగా వ్యూస్‌తో టాప్ వన్ ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. ఫిషింగ్ హార్బర్ విలేజ్, పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న దేవర గ్లింప్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ భామకు దేవర తెలుగు డెబ్యూ ప్రాజెక్ట్. దేవర పార్టు 1 డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. కాగా మేకర్స్ చాలా రోజుల క్రితం లాంఛ్ చేసిన దేవర ఒరిజినల్ సౌండ్ ట్రాక్ స్టన్నింగ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సెగలు పుట్టిస్తోంది. దేవరలో బాలీవుడ్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ ఇతర కీ రోల్స్ పోషిస్తున్నారు. మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## బేబీజాన్‌లో కేక పుట్టించిన కీర్తి సురేశ్



హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

మహానటి సినిమాతో తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది కీర్తిసురేశ్. ఈ సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న కీర్తిసురేశ్ బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న బేబీజాన్‌లో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోందని తెలిసిందే. కాగా ఈ మూవీలో కీర్తిసురేశ్ బోల్డ్ లిప్‌లాక్ సీన్‌లో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న వార్త ఒకటి బీటౌన్‌గా హాట్ టాపిక్‌గా మారింది. బేబీ జాన్‌లో వామికా గబ్బి మరో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని కోలీవుడ్ డైరెక్ట్ కాలీస్ డైరెక్ట్ చేస్తుండగా.. జవాన్ డైరెక్టర్ అట్లీ నిర్మిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది.ఈ చిత్రాన్ని మే 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందిస్తుండగా.. సినీ1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. బేబీజాన్ కీర్తిసురేశ్ బాలీవుడ్ డెబ్యూ సినిమా కావడం విశేషం. ఈ భామ ప్రస్తుతం తమిళంలో నాలుగు సినిమాల్లో నటిస్తోంది.

## కాజల్ సత్యభామ సినిమా జూన్ 7కు వాయిదా

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్



మే 31న సుమారు అరడజనుకు పైగా సినిమాలు విడుదలవుతాయయనుకుంటున్న సమయంలో అందులో ఒక్కో సినిమా వాయిదా పడుతూ వస్తోంది. సుధీర్ బాబు నటించిన 'హరోం హర' మే 31న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు ఆ సినిమా జూన్ 14న విడుదలవుతుంది. ఇప్పుడు ఇంకో సినిమా కూడా విడుదల వాయిదా వేశారు. కాజల్ అగర్వాల్ పోలీసు పాత్రలో నటించిన 'సత్యభామ' సినిమా కూడా విడుదల వాయిదా పడింది. కొత్త విడుదల తేదీ జూన్ 7 అని అధికారికంగా ప్రకటించారు. మే 31న ఎక్కువ సినిమాలు విడుదలకి ఉండటంతో, అందరితోపాటుగా ఎందుకు పోటీ అని జూన్ 7 కి ఈ 'సత్యభామ' ని వాయిదా వేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమా ప్రీ విడుదల వేడుక మాత్రం యధావిధిగా జరుగుతుందని చెపుతున్నారు. నందమూరి బాలకృష్ణ ప్రత్యేక అతిధిగా వచ్చి ఈ సినిమా ప్రీ విడుదల వేడుకలో పాల్గొంటారని చెప్పారు. 'భగవంత్ కేసరి' సినిమా విజయం తరువాత కాజల్ అగర్వాల్

చేస్తున్న సినిమా ఈ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకుడు, నవీన్ చంద్ర ఒక ముఖ్యమైన పాత్రలో కనపడనున్నాడని తెలుస్తోంది. కాజల్ అగర్వాల్ ఇందులో ఒక పవర్ ఫుల్ పోలీసు పాత్రలో నటించింది. ఈ చిత్ర ప్రచారాలు విరివిగానే చేస్తున్నారు, కాజల్ ఈ సినిమాని తన వ్యక్తిగతంగా తీసుకొని మరీ ప్రచారాలు చేస్తున్నట్టుగా వినికిడి. 'మేజర్' లాంటి అద్భుతమైన సినిమాకి దర్శకత్వం వహించిన, శశికిరణ్ తిక్క ఈ సినిమాకి సమర్పకుడు, అలాగే కథనం కూడా అందిస్తున్నారు.




## ఓటిటిలోకి విశాల్ రత్నం మూవీ

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

తమిళ నటుడు విశాల్ చాలా రోజులు తర్వాత 'రత్నం' అంటూ ఊరమాస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సింగం చిత్రాల ఫేమ్ హరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటించింది. ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 26న విడుదల చేయగా.. బాక్సాఫీస్ వద్ద మోస్తరు విజయం అందుకుంది. అయితే ఈ చిత్రం విడుదలై నెల రోజులు కూడా కాకముందే ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు బోర్డర్ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా స్టోరీ ఉండగా.. సముద్రఖని, యోగిబాబు, గౌతమ్ వాసుదేవ్ మీనన్ తదితరులు ఈ చిత్రంలో

కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు.

## లవ్‌మీ సినిమాతో వస్తున్న వైష్ణవి చైతన్య

హైదరాబాద్,మే23(అక్షరం న్యూస్

ఈమధ్య కాలంలో ఒక తెలుగమ్మాయికి మంచి పేరు వచ్చిందంటే ఆ అమ్మాయి ఒక్క వైష్ణవి చైతన్య అనే చెప్పాలి. 'అల వైకుంఠపురంలో' అల్లు అర్జున్‌కి చెల్లెలుగా నటించి 'వాళ్ళు నా చున్నీ ఎత్తుకెళ్లి పోయారురా' అంటూ అల్లు అర్జున్ తో అన్న ఆ సన్నివేశం అందరికీ గుర్తుంది. అదే వైష్ణవి చైతన్య గురించి అదే అల్లు అర్జున్ 'బేబీ' సినిమా విజయోత్సవ సభలో ఎంత గొప్పగా చెప్పారో కూడా అందరికీ తెలిసిన విషయమే. వైష్ణవి చైతన్య 'బేబీ' అనే సినిమాతో తెలుగు పరిశ్రమలో ఒక ప్రకంపనలు సృష్టించింది. ఎక్కడినుండో వచ్చి తెలుగురాని కథానాయికలు ఏలుతున్న ఈ సమయంలో అవకాశం ఇస్తే తెలుగు అమ్మాయి ఎంత చక్కటి ప్రతిభను కనబరుస్తుందో చేసి చూపించింది వైష్ణవి. 'బేబీ' సినిమాతో విమర్శకుల ప్రశంసలే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో యువతని కూడా ఇట్టే ఆకర్షించిన నటి వైష్ణవి చైతన్య. ఇప్పుడు 'లవ్ మీ' సినిమాకి ప్రత్యేక ఆకర్షణ వైష్ణవి చైతన్య అని మాత్రమే చెప్పాలి అని అంటున్నారు.'మే 25న విడుదలవబోతున్న 'లవ్ మీ' సినిమాలో అందరి దృష్టి ఇప్పుడు వైష్ణవిపైనే ఉన్నాయని తెలుస్తోంది. 'బేబీ' సినిమాతో ఒక సంచలనం సృష్టించిన వైష్ణవి, 'లవ్ మీ' లో ఎలాంటి పాత్ర చేస్తోంది, ఆమె ప్రతిభని తెలుగు ప్రేక్షకులకి మరోసారి చూపించే దిశగా ఆ పాత్ర ఉంటుందా అనే ఆసక్తితో ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో కథానాయకురాలిగా నటించటంతో పాటు, ఒక పాట కూడా పాడింది వైష్ణవి. లెజండరీ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఈ సినిమాకి సంగీతం సమకూరిస్తే, అయన సంగీత దర్శకత్వంలో వైష్ణవి పాట పాడటం ఇంకొక ఆసక్తికరమైన విషయం. ఈ సినిమాకి దర్శకుడు అరుణ్ భీమవరపు, ఛాయాగ్రహణం దేశంలో అత్యంత ప్రతిభావంతుడైన పీసీ శ్రీరామ్. ఇంతమంది పెద్ద పెద్ద సాంకేతిక నిపుణలతో పనిచేసే అవకాశం తన కెరీర్ ఆరంభంలోనే వైష్ణవికి రావటం నిజంగా ఆమె ప్రతిభకి తార్కాణం. ఆశిష్ రెడ్డి ఈ సినిమాలో కథానాయకుడు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ సినిమాని నిర్మిస్తున్నారు.



## కల్తీ విత్తనాలను అరికట్టాలి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/మే 23 అక్షరం న్యూస్:** జిల్లాలో కల్తీ విత్తనాలనురికట్టాలని, బ్లాకులో విత్తనాల అమ్ముతున్న నర్సంపేట లోని పరమేశ్వర సీడ్స్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలని, వర్షాల మూలంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను ప్రభుత్వమే ఇన్పుట్ సబ్సిడీ ద్వారా అందించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొర్ర ఆనంద్, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్ల పైడి జిల్లా నాయకులు భూమా అశోక్, ఎలకంటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 23 :** మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగాఉంటుందని, తడిసిన వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారుగురువారం రఘునాథపల్లి మండలంలో ని అశ్వరావు పల్లి, వెల్ది, కన్నాయపల్లి గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడవడంతో కాంగ్రెస్ బృందం సభ్యులు అక్కడికి వెళ్లి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రైతులు అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల నరేందర్, నామాల బుచ్చయ్య గౌడ్,గాదే రమేష్, చెంచు రమేష్, కొలిపాక మల్లేష్, హుస్సేన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టిపిసిలో ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం



**జ్యోతి నగర్ మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి కృష్ణా నగర్ లో తటపర్తి వీర రాఘవరావు దంపతుల మార్గదర్శనంలో మాస్టర్ రమాదేవి నిర్వహిస్తున్న మూడు రోజుల ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరం రెండో రోజు బుద్ధ పౌర్ణిమ సందర్భంగా రజిని మాస్టర్ ఆత్మజ్ఞాన శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో పూర్తి వివరాలతో కూడిన క్లాసును నిర్వహించి పాల్గొన్న వారిని ఆశ్చర్యపరిచారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్న సీతారామ సేవా సమితి సంస్థ నుంచి గోలి వాడ చంద్రకళ ఎస్ రమాదేవి బి శ్రీదేవి సరిత లక్ష్మి బి లతా పి వనిత పాల్గొని రమాదేవి మాస్టర్ బోధనల విని ధ్యానంలో పాల్గొన్నారు వివరంగా చెప్పిన మాస్టర్ రమాదేవికి సీతారామ సేవా సమితి బృందం పాల్గొన్న ఇతరులు కృతజ్ఞతలు తెలిపారు

## పవర్ క్విజ్ లో ఎన్టిపిసి అధికారులు ప్రథమ స్థానం




**జ్యోతి నగర్ మే 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి పవర్ క్విజ్ పోటీలో రామగుండం ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టుకు చెందిన ఇద్దరు అధికారుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది వారికి గురువారం బహుమతులు అందజేశారు ఢిల్లీ సమీపంలోని నోయిడాలో జరిగిన ఈ పవర్ క్విజ్ లో మొత్తం ఎన్ టి పి సి లోని అన్ని యూనిట్ల అధికారులు పాల్గొన్నారు. రామగుండం కేదార్ రంజాన్ పండుగ ఈజీ ఎం హెచ్ ఆర్ విజయ్ కుమార్ ఇతర అధికారులు విజేతలకు అభినందనలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

**- భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఉమాకాంత్, మీడియా సెక్రెటరీ కవటం శ్రీనివాస్**



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.23/ అక్షరం న్యూస్:** హెచ్ఆర్సీఐ సంస్థ స్థాపించి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ , జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నరసింహారావు అధ్యక్షతన నేడు విశాఖపట్నం, సింహాచలంలో గల ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ద్వితీయ వార్షికోత్సవం జరపుతున్నారు. సంస్థలో అనేక రకాల సమస్యల మీద పోరాడిన కుటుంబ సభ్యులకు, అంబేద్కర్ జయంతి వర్ధంతి, గాంధీ జయంతి వర్ధంతి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం, జాతీయ మానవ హక్కుల దినోత్సవం లాంటి కార్యక్రమాలు చేసిన, సంస్థ వెన్నంటే ఉండి నడిపిస్తున్న, సభ్యులను ఘనంగా సత్కరించుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్ష కార్యదర్శులు, దక్షిణ భారతదేశ అధ్యక్ష కార్యదర్శులు, దక్షిణ భారతదేశ మహిళలు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షులు, వివిధ ఉన్నతమైన హోదాలలో ఉన్నటువంటి హెచ్ఆర్సీఐ కుటుంబ సభ్యులందరూ హాజరు కానున్నారు. ఈ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఉమాకాంత్, మీడియా సెక్రెటరీ కవటం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

తీన్మార్ మల్లన్న కు మొదటి

## ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి..



**ఖమ్మం/వైరా మే 23 (అక్షరంన్యూస్):** నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి పరాధాన్యత ఓటు వేసి గెలిపించండి అని యువజన కాంగ్రెస్ నాయకుడు రేచర్ల వెంకటేష్ అన్నారు ,గురువారం రేచర్ల వెంకటేష్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో సిపిఎం సిపిఐ పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలని, తీన్మార్ మల్లన్న ను శాసల మండల కి పంపిస్తే సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా ఉంటాడని ప్రతి ఒక్కరూ తీన్మార్ మల్లన్న గెలిపించాలని వెంకటేష్ కోరారు.

# ప్రేమేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం





**ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్):** గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని విజయాన్ని ఆకర్షిస్తూ గురువారం తల్లాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చల్లా నాగులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన గ్రాడ్యుయేషన్ ఓటర్లను దగ్గరికి వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగుల డిమాండ్ల పరిష్కారం బిజెపి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్లు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు వేము అశోక్, విష్ణు, కళ్యాణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అమలోద్భవి మాత దేవాలయం ప్రారంభించిన ఖమ్మం పిఠాధిపతులు పాల్ మైపన్, సగిలి ప్రకాష్







**ఖమ్మం/వైరా మే 23 (అక్షరంన్యూస్):** వైరా మునిసిపాలిటీ సోమవరం గ్రామంలో నూతనంగా పునర్నిర్మాణం చేపట్టిన అమలోద్భవి మాత దేవాలయాన్ని ఖమ్మం పీఠాధిపతులు బిషప్ సగిలి ప్రకాశం విశ్రాంతి పీఠాధిపతులు డాక్టర్ పాల్ మైపన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు పూజలు నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు డాక్టర్ పాల్ మైపన్ సగిలి ప్రకాశం మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. క్రీస్తు జీవితాన్ని ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. క్రీస్తును అనునిత్యం తలుచుకునేందుకు ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి శుభ పరిణామం అని అన్నారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని సేవకు ఖర్చు చేయాలని పేదవారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రార్థన మందిరాలు శాంతిని నెలకొల్పుతాయని అన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరై ప్రార్థన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం విశ్రాంతి పీఠాధిపతులు పాల్ మైపన్, ఖమ్మం పీఠాధిపతులు, సగిలి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శీలం వెంకట నర్సిరెడ్డి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఏదునూరి సీతారాములు, పమ్మి అశోక్ పొదిలి హరినాథ్, కొల్లి రమేష్, గొల్లపూడి కృష్ణారావు, మేడిశెట్టి కృష్ణ,జవాజీ నాగరాజు కమిటీ నిర్వాహకులు నంద్రు నాగరాజు, ఇండ్ల పుల్లయ్య,తాటికొండ రాంబాబు,ఎన్ గోపి, కర్రీ నాగభూషణం ఇండ్ల సురేష్, ఇండ్ల బాబు, ఆది ఆనందరావు, స్థానికులు భక్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు తథ్యం



**వరంగల్ జిల్లా/ సంగెం మండలం/ అక్షరం న్యూస్:** సంగెం మండల కేంద్రంలో వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కొరకై ప్రచార నేపథ్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టబద్రుల ఇన్చార్జిలు కత్తెరపల్లి దామోదర్, యార బాలకృష్ణ ,జున్న రాజు, తదితరులు మాట్లాడుతూ బిట్స్ పిలానీ లో విద్యాభ్యాసం పూర్తి చేసి అమెరికాలో ఉన్నత ఉద్యోగం ఉంది ఏడు సంవత్సరాల పాటు పని చేసిన తర్వాత ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవ ధ్యేయంగా ఎమ్మెల్సీ బరిలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టబద్రులుగా మనమంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు పట్టబద్రుల సమస్యలపై మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రశ్నించే గొంతుకగా రాకేష్ రెడ్డి గారిని గెలిపించాల్సి నటువంటి అవసరం మనందరి మీద ఉన్నదని ఈ సందర్భంగా కోరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పల్లి బఠానీ బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నకి అలియాస్ (చింతపండు నవీన్) ఓటు వేయవద్దని కోరారు.ఎందుకంటే 56 కేసుల్లో నేర చరిత్ర కలిగి ఉన్న ఒక క్రిమినల్ తీన్మార్ మల్లన్న అని అలాంటి వ్యక్తికి ఓటు వేసి వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధినేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నిరుద్యోగ భృతి ఇస్తున్నామని సభలలో చెబుతుంటే... ఇంకోపక్క నిండు అసెంబ్లీలో గౌరవ మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారు నిరుద్యోగ భృతి లేదు అని గా చెప్పడం సిగ్గు చేటు అని. అసలు నిరుద్యోగ భృతి ఉన్నదా లేదా అనే విషయంపై స్పష్టత ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పట్టభద్రులను ఓటు అడగాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగెం మాజీ సర్పంచ్ గుండేటి బాబు పట్టభద్రుల క్లస్టర్ ఇన్చార్జీలు పెండ్లి పురుషోత్తం రెడ్డి మునుకుంట్ల చంద్రశేఖర్ బొమ్మల శంకర్ చిర్రా రాజకుమార్,యర రంజిత్ కుమార్ కాగితాల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకతోనే న్యాయం..

**- పాలకులను నిలదీసే సత్తావున్న మల్లన్నను శాసనమండలికి పంపాలి సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్.కె. సాబీర్ పాషా**
**- మల్లన్న గెలుపుకోసం సిపిఐ విస్తృత ప్రచారం**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.23 /అక్షరం న్యూస్:** పాలకులను నిలదీసే సత్తావున్న మల్లన్నను పట్టభద్రులు శాసనమండలికి పంపాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. గురువారం ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపుకోసం సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఎల్ఐసి, బ్యాంకులు, విద్యాసంస్థల్లోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ప్రచార కరపత్రాలు అందించి మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గం నుంచి గెలిచినా పల్లా రాజేశ్వర్ రెడ్డి పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి కేసీఆరుకు ఊడిగం చేయాంతోనే కాలంవెళ్లదీశాడని, ఆరేళ్ళ పదవిని కట్టబెడితే పదవినుంచి తప్పుకొని ఉప ఎన్నికకు కారణమయ్యాడని విమర్శించారు. రాజధానికే పరిమితమయ్యే బిజెపి అభ్యర్థికి ఓట్లడిగె అర్హత, హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితిలో కమ్యూనిస్టు, కాంగ్రెస్ కలయికనే ప్రజలు కోరుకుంటున్నారని, వారితోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. బాధ్యతగల పౌరుడిగా అనాదిగా ప్రజలపక్షం వహిస్తూ పాలకులను నిలదీసే సత్తావున్న మల్లన్నను పట్టభద్రులు శాసనమండలికి పంపాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, ఫహీమ్, జర్పుల ఉపేందర్, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ చారి, యూసుఫ్, ధర్మరాజు, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, ఖయూమ్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్..

**- బంగారం,వెండి వస్తువులు, 2 సెల్ ఫోన్ లు మరియు ఒక యనికాన్ బైక్ స్వాధీనం**

**మహబూబాబాద్/గార్ల /మే 23/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకుగురువారం నాడు ఎస్ఐ జి ఉపేందర్ వారి సిబ్బందితో మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్ లోని పూలేజంక్షన్ వద్ద వెహికల్ చెకింగ్ చేయుచుండగా యూనికాన్ బైక్ పై ఒక వ్యక్తి అనుమానస్పదంగా రావడాన్ని గమనించారు. వెంటనే అతనిని పట్టుకొని బండికి సంబంధించిన పత్రాలు అడుగగా, అతని వద్ద ఎలాంటి బండి పత్రాలు లేకపోవడంతోపాటు, అతను గతంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం కేసులో అరెస్ట్ అయిన చింత యుగేందర్ %ం/శీ% మల్లయ్య, వయస్సు: 27 సం. లు, కులం: మాదిగ, వృత్తి: సుతారి పని, నివాసం: వికలాంగుల కాలనీ, గార్ల మండలం కావడంతో అనుమానంతో అతనిని తనిఖీ చేయగా అతని వద్ద బంగారం, వెండి వస్తువులు మరియు కొన్ని సెల్ ఫోన్ లు ఉండడంతో విచారించారు. ఖమ్మం, మహబూబాబాద్ లలో పలుదొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. యుగేందర్ కు ముగ్గురు అన్నదమ్ములు ఉన్నారు. వారిలో యుగేందర్ మరియు అశోక్ ఇద్దరు జల్సాలకు అలవాటుపడి మహబూబాబాద్, గార్ల, ఖమ్మం, డోర్నకల్, సీరోలు మొదలగు ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసి జైలుకు కూడా వెళ్లారు. నిందితుని యొక్క వివరాలు:1) చింత యుగే%శీ%దర్ %ం/శీ% మల్లయ్య, వయస్సు: 27 సం. లు, కులం: మాదిగ, వృత్తి: సుతారి పని, నివాసం: వికలాంగుల కాలనీ, గార్ల మండలం ఈ కేసులలో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ సిసిఎస్ సిఐ చంద్రమౌళి, మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్,ఎస్ఐ ఉపేందర్ లను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు అభినందించారు.

## సమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి



**ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్):** పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 27 న జరగనున్న ఎం.ఎల్.సి. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్ రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ ఎం.ఎల్.సి. ఎన్నికల ఇంచార్జి గుండాల కృష్ణ కోరారు. రాకేశ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ గురువారం 44, తదితర డివిజన్ల పరిధిలో నీ పట్టభద్రుల ను కలసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రకటించిన నిరుద్యోగుల కు ఉద్యోగ కల్పన తదితర హామీలు అమలు చేయడం లో విఫలమైందన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం విద్యా వంతుడైన రాకేశ్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఆయన ను గెలిపిస్తే పెద్దల సభలో ప్రశ్నించే గొంతుక గా వ్యవహరిస్తూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని వెల్లడించారు. దీనిని దృష్టి లో వుంచుకొని పట్టభద్రులు బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,నాయకులు శీలం శెట్టి వీరభద్రం,కన్నం ప్రసన్న,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**జనగామ జిల్లా/ రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్) మే 23:** ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వరి ధాన్యంను వెంటనే కొనుగోలు చేసి రైతులను అదు కోవాలని తాజా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఖిలాషాపూర్ గ్రామం లోని ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యంను ఆయన గురువారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రోజుల తరబడి ఉంటున్న వరి ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల వర్షాలకు తడిసి ముద్దగా మారి మొలక వస్తుందని రైతులు మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు రోదిస్తూ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులకు సకాలంలో బర్దాన్లు అందించకపోవడంతో కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి ధాన్యంను సకాలంలో కొనుగోలు చేశామని, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతుల పట్ల ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడనాడకుంటే రైతులకు సరైన న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో వారాల రమేష్, ముప్పిడి శ్రీనివాస్, కావటి యాదగిరి, శంకర్, రాజయ్య, మహమ్మద్ గౌస్, జోగు శ్రీకాంత్, తిప్పారపు రమ్య, మమత తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించి....

**- బీజేపీ, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పండి**

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కో-ఆర్డినేటర్ నాగా సీతారాములు**



**భద్రాద్రి జిల్లా/ అశ్వారావుపేట/ మే.23/ అక్షరం న్యూస్:** మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి.... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లకు బుద్ధి చెప్పాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ కొ ఆర్డినేటర్ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అధ్యక్షతన దమ్మపేట మండలం గండుగలపల్లిలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డిలతో కలిసి నాగసీతారములు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ, సిపిఎం, టీజెఎస్ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధ్యాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**-స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**



**జఫర్ గడ్, మే23, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండలంలోని ఓబులాపూర్, ముగ్దమ్ తండ,షాపెల్లి, తీగారం,సూరారం హిమ్మత్ నగర్ తదితర గ్రామాల్లో గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న చేతి గుర్తుకు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష గొంతుల స్వరమై ఒక్క గొంతుగా మారిన తీన్మార్ మల్లన్న

**- తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ :ఎం.డి.రజాక్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.23/ అక్షరం న్యూస్:** లక్ష గొంతుల స్వరమై ఒక్క గొంతు గా మారిన తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా చట్టసభలకు పంపేందుకు 27న జరగనున్న నల్గొండ, వరంగల్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పిలుపునిచ్చారు. గురువారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్, మరియు ఎం.వి.టి.సి, సివిల్ డిపార్ట్మెంట్ నందు మిత్రపక్షాలు సిపిఐ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు ఆంతోటి నాగేశ్వరరావు, ఐఎన్టీయూసీ ఫిట్ కార్యదర్శులు,ఎండి సత్తార్ పాష, శనిగరపు కుమార్ బ్రాంచ్ కార్యదర్శి జల్లి కిరణ్, భీముడు, ఆర్గనైజింగ్ కమిటీ వెంకటస్వామి, ఐఎన్టియుసి నాయకులు రవీందర్(విటిపి) మంగ రమేష్, లెనిన్ బాబు, గోపాల్, శ్రీమన్నారాయణ, బాబుదిన్, టిఆర్ఎస్ రాజు, కొప్పుల కుమార్, ఎండి గౌస్ సిహెచ్ దేవేందర్, రామాచారి,గ్గోల శ్రీనివాస్, టి రమేష్, పరశు రాం, నరసింహారావు, ఎల్లయ్య, జాన్సన్, సమ్మయ్య, రాజయ్య, శ్రీనివాస్, నాగ మోహన్, దుర్గ ప్రసాద్, హరీష్ ఎస్ కె రియాజ్, మరియు డి ఎల్ ఆర్ మిత్రులు రాజ్ కుమార్ యాదగిరి, రవి ,వెంకటేశ్వర్లు సుబ్బారావు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు , శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో విత్తనాలు, ఎరువుల డీలర్లతో సమీక్ష...

**- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు..**

**- ఏడిఏ, ఏవో, ఎస్సై..**

**ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్):** నకిలీ విత్తనాలు ఎరువులు పురుగుల మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ, ఏవో, ఎస్సై అన్నారు. గురువారం తల్లాడ రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విత్తన, ఎరువుల, పురుగుల మందుల డీలర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సంచాలకులు యు. నరసింహారావు మాట్లాడుతూ.. విత్తనాలను ప్రభుత్వం అనుమతి పొందిన కంపెనీల దగ్గర కొనుగోలు చేయాలని చెప్పారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ ఏసిటీ ప్రకారం నిర్వహించాలని, విత్తనాల పురుగుల మందుల ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలు తప్పనిసరిగా %ఞశీం ఎవఎష్టఱఅవ% ద్వారా నే నిర్వహించాలని తెలిపారు. తల్లాడ ఎస్సై కొండలరావు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మినచో ఐపీసీ సెక్షన్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతిరోజు స్టాక్ బోర్డ్ వేదక ఇవ్వాలని. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విత్తనాలు, పురుగు మందులు ఎరువులు అమ్మకాలు జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏఈఓ గురుమూర్తి, డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న భారీ విజయానికి అంతా కృషి చేయాలి..



**- కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో రఘురాం రెడ్డి పిలుపు ..**

**- మార్పు ఆవశ్యకతను వివరిద్దాం..**

**- ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్**

**ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్)** ఖమ్మం: ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని, ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మ%శీ%లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు. ప్రతి గ్రామంలో కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించాలని కోరారు.

పట్టభద్రుల వద్దకే మనం: రఘునాథ్ యాదవ్గ్రామ గ్రామాన పట్టభద్రుల వద్దకు వెళ్లి.. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిన ఆవశ్యకత వివరిద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజకవర్గ ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం, పట్టభద్రుల వాణి వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జెడ్పిటిసి బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్, కాంగ్రెస్ రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, మద్ది మల్లారెడ్డి, రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను అరికట్టాలి..

**- నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు**

**- మందులను విక్రయిస్తున్న వ్యాపారులపై కఠినమైన చర్యలు**

**- తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఓ తాజుద్దీన్ కి బిజెపి నాయకులు వినతి..**

**ఖమ్మం/తల్లాడ మే 23 (అక్షరంన్యూస్):** భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల అధ్యక్షుడు ఆపద వెంకట రామారావు ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలు పురుగు మందులను అరికట్టాలని నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని తల్లాడ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో గత ఖరీఫ్ రబీ కాలాలలో రైతాంగం కొంత మంది రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయారని ఆ విధంగా రైతులకు నష్టం జరగకుండా నాణ్యమైన వరి పత్తి మిర్చి అన్ని రకాల వంగడాలను అదీ కృత డీలర్ల ద్వారా మాత్రమే అందించాలని, ఖరీఫ్ వ్యవసాయం ఆరంభమయ్యే సమయంలో రైతులను కూడా అప్రమత్తం చేయాలని సకాలంలో ఎరువులు పురుగు మందులు విత్తనాలను అందించాలని ప్రైవేటు డీలర్లతో పాటుగా మండలంలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ సంఘాల వద్ద కూడా విత్తనాలను పురుగు మందులను ఎరువులను రైతులకు అందుబాటులో ఉండేటట్లుగా చూడాలని రైతులు వేసే పంటలను వ్యవసాయ అధికారులు సత్వరమే క్రాఫ్ బుకింగ్ చేయాలని రైతులు ఎవరి వద్ద అయినా విత్తనాలు తీసుకుంటే దానికి సంబంధించి రసీదు, తదుపరి ఆ పంట వచ్చేంత వరకు కూడా ఆ రసీదులు దానికి సంబంధించి నటువంటి బ్యాగులను కూడా రైతులు దాచుకునేటట్లుగా రైతులను చైతన్య పరచాలని వారికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు జిల్లా కోపరేటివ్ సెల్ కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు జిల్లా నాయకులు దూపాటి భద్రరాజు నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు ఎల్లంకి సుధాకర్ రాయల రమేష్, చల్లా నరేష్, చల్లా వెంకటి, తమ్మిశెట్టి కృష్ణ, పెరిక కిరణ్, తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609